
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 16 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 289/ పేజీలు : 8 / వెల : రూ.5/-

ఈ గడ్డ.. దేవాలయాలకు అడ్డా..



## ఉపాధ్యాయులపై అక్రమ కేసులు
# ఎత్తేస్తాం

- వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తాం
- న్యాయపరంగా చిక్కులు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నాం
- గత ఐదేళ్లలో ఉద్యోగ నియమకాలు సున్నా అని విమర్శించారు
- డీఎస్సీ ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని మండిపడ్డారు
- ఉపాధ్యాయులపై వైకాపా హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తాం
- తెదేపా హయాంలో మొత్తంగా 15 సార్లు డీఎస్సీ నిర్వహించాం
- ప్రస్తుతం కూటమి సర్కార్ మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది
- ఇందుకు సంబంధించి అభ్యర్థులకు వయో పరిమితిని పెంచేలా చర్యలు
- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నాం
- ఆంధ్రప్రదేశ్ మోడల్ ఎడ్యుకేషన్‌లో ఉపాధ్యాయుల్ని భాగస్వామ్యం చేస్తాం : నారా లోకేశ్

**అమరావతి :** వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. న్యాయపరంగా చిక్కులు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసన సభలో ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో ఉద్యోగ నియమకాలు సున్నా అని విమర్శించారు. డీఎస్సీ ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని మండి పడ్డారు. ఉపాధ్యాయులపై వైకాపా హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తామన్నారు. తెదేపా హయాంలో మొత్తంగా 15 సార్లు డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. ప్రస్తుతం కూటమి సర్కార్ మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇందుకు సంబంధించి అభ్యర్థులకు

..2వ పేజీలో


## పేదలకు గ్రామాల్లో 3, పట్టణాల్లో...
# 2 సెంట్ల స్థలం.. ఇల్లు కట్టిస్తాం..

**డిసెంబరులో లక్ష ఇళ్లలో గృహ ప్రవేశాలు చేసేలా కార్యాచరణ చేస్తున్నాం**

- ఒకే రోజు అన్ని పనులు చేస్తామని తమ ప్రభుత్వం చెప్పటం లేదు..
- నక్కపల్లి, కొప్పర్తి తదితర పారిశ్రామిక జోన్‌లకు రూ.10వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం
- ఎప్పుడూ జరగని విధ్వంసం రాష్ట్రంలో జరిగింది..అధికారులు, వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయి
- ప్రతీ వ్యవస్థను ఇప్పుడు గాడిలో పెడుతున్నాం.. మొత్తం బడ్జెట్ రూ.2.94లక్షల కోట్లు..
- గతేడాది కంటే ఎక్కువ.. ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఒక మంచి బడ్జెట్‌ను తీసుకురాగలిగాం..
- రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలగకుండా పట్టుదలతో కృషి చేస్తున్నాం..
- ఒక మంచి ప్రభుత్వం వల్ల ప్రజల జీవితాలు ఎలా మారాయనేది ఆలోచించాలి : సీఎం చంద్రబాబు



**అమరావతి:** పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల భూమి ఇచ్చి ఇళ్లు కట్టించి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డిసెంబరులో లక్ష ఇళ్లలో గృహ ప్రవేశాలు చేసేలా కార్యాచరణ చేస్తున్నామన్నారు. ఒకే రోజు అన్ని పనులు చేస్తామని తమ ప్రభుత్వం చెప్పటం లేదని అన్నారు. నక్కపల్లి, కొప్పర్తి తదితర పారిశ్రామిక జోన్‌లకు రూ.10వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. "ఎప్పుడూ జరగని విధ్వంసం రాష్ట్రంలో జరిగింది. అధికారులు, వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయి. ప్రతీ వ్యవస్థను ఇప్పుడు గాడిలో పెడుతున్నాం. మొత్తం బడ్జెట్ రూ.2.94లక్షల కోట్లు.. గతేడాది కంటే ఎక్కువ. ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఒక మంచి బడ్జెట్‌ను తీసుకురాగలిగాం. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలగకుండా పట్టుదలతో కృషి చేస్తున్నాం. ఒక మంచి ప్రభుత్వం వల్ల ప్రజల జీవితాలు ఎలా మారాయనేది ఆలోచించాలి" అని చంద్రబాబు అన్నారు.



## వామ్మో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంత అప్పు ఉందా..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంత అప్పు ఉందో సీఎం చంద్రబాబు అసెంబ్లీలో వెల్లడించారు.

గవర్నమెంట్ అప్పు – రూ.4,38,278 కోట్లు
పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్ – రూ.80,914 కోట్లు
కార్పొరేషన్స్ నుంచి తీసుకున్న అప్పులు – రూ.2,48,677 కోట్లు
సివిల్ సప్లైస్‌లో అప్పు – రూ.36,000 కోట్లు
పవర్ సెక్టార్‌కి ఇవ్వాల్సిన అప్పు – రూ.34,267 కోట్లు
అవుట్ స్టాండింగ్ డ్యూస్ టు వెండార్స్ అన్ని స్కీమ్స్ – రూ.1,13,244 కోట్లు
అవుట్ స్టాండింగ్ డ్యూస్ టూ ఎంప్లాయీస్ – రూ. 21,980 కోట్లు
నాన్ కాంట్రిబ్యూషన్ సింకింగ్ ఫండ్ – రూ.1,191 కోట్లు.

మొత్తంగా ఆంధ్రప్రదేశ్ మొత్తం అప్పు రూ.9,74,556 కోట్లుగా సీఎం చంద్రబాబు అసెంబ్లీలో తెలిపారు. ఇది కాదని ఎవరైనా అంటే, అసెంబ్లీకి రండి.. లెక్కలు తేల్చుదాం అని సవాల్ విసిరారు చంద్రబాబు.




సూర్య



# కించపరిచే పోస్టులతో జాగ్రత్త.. కేసు నమోదైతే భవిష్యత్ ఖతం..

## యువతకు పోలీస్ వార్నింగ్

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సోషల్ మీడియాలో కించపరిచే విధంగా పోస్టులు పెట్టేవారిపై పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. ప్రకాశం జిల్లా పోలీసులు సోషల్ మీడియాలో అసభ్యకరమైన, అనైతిక, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన వారి పని పడుతున్నారు.**

సోషల్ మీడియాలో అసభ్యకరమైన, అనైతిక, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన వారికి ప్రకాశం జిల్లా పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అసభ్యకరమైన, అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెడితే ఐటీ యాక్ట్ కింద కేసులుపెట్టి నోటీసులు జారీ చేస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మద్దిపాడు పోలీస్ స్టేషన్లో వివాదాస్పద సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మ, సినీనటుడు వైసీపీ నేత పోసాని కృష్ణమురళిలపై కేసులు నమోదు చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని అరెస్ట్ చేయాలని తెలుగుదేశం నాయకులు ఫిర్యాదు చేశారు. పోసాని మీడియా సమావేశంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడును దూషించారని అతనిపై చర్యలు తీసుకోవాలని




టీ.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు బెజవాడ ప్రసాద్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సాంబశివయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసేందుకు లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నారు. ఇక్కడ కేసు నమోదైతే పోసానికి ఇబ్బందులు తప్పవని తెలుస్తుంది. మరో వైపు ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మపై నమోదైన కేసులో పోలీసులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. విచారణకు ఈనెల 19న మద్దిపాడు పోలీస్ స్టేషన్లో హాజరుకావాలంటూ ప్రకాశం జిల్లా పోలీసులు రాంగోపాల్‌వర్మకు హైదరాబాద్‌కు వెళ్ళి మరీ నోటీసులు ఇచ్చారు. వ్యూహం సినిమా ప్రమోషన్లలో భాగంగా ఎక్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నారా లోకేష్, నారా బ్రాహ్మణిలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మద్దిపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎం. రామలింగం మద్దిపాడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వర్మపై కేసు నమోదైంది. సామాజిక మాధ్యమాల్లో సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై హేయమైన, జుగుప్సాకరమైన పదజాలంతో ఫొటోలు/వీడియోలు మార్ఫింగ్, ట్రోలింగ్ చేసినా, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, కించపరిచే వ్యాఖ్యలు చేస్తే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ దామోదర్ తెలిపారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానలు దెబ్బతినేలాగానీ కుల/మత/రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు/అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన, హేయమైన, విద్వేషకర పోస్టులు చేసే వారిపై, నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టిన, షేర్ చేసే వారిపై, సంబంధిత గ్రూప్ అడ్మిన్లపై చట్ట ప్రకారం చర్యలు తప్పవంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరించటం, కుట్ర చేయటం వంటివి కూడా చట్టరీత్య నేరమని ఎస్పీ తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు సైబర్ సెల్ లోని సోషల్ మీడియా టిమ్ ద్వారా నిరంతరం గమనిస్తూ ఉంటారని, సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యువత, అనవసర పోస్ట్‌ల ద్వారా వారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ఒకసారి కేసు నమోదు అయితే ఉద్యోగావకాశాలు, పాస్‌పోర్ట్, వీసాల కోసం ఇబ్బందులు ఎదురవుతాయని ఎస్పీ సూచించారు.

---

### రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు

# ప్రయత్నిస్తున్నాం

**అమరావతి:** రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రాన్ని నిలబెట్టాలనే ఉద్దేశంతోనే కూటమిగా ఏర్పడి పోటీ చేశామన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలవడం ఒక చరిత్ర అని చెప్పారు. బడ్జెట్‌పై శాసనసభలో ఆయన మాట్లాడారు. మోదీ, పవన్, ప్రజలు నాపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారని దానిని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు "రాష్ట్ర విభజన సమయంలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. 2014లో మనకు లోటు కరెంట్ ఉండేది. అనేక విధానాలు తీసుకొచ్చి మిగులు కరెంట్ పరిస్థితికి తెచ్చాం. రాష్ట్రంలో సరికొత్త ఆర్థిక వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. అమరావతి రైతులు ఎంతో నమ్మకంతో భూములు ఇచ్చారు. 2019లోనూ విజయం సాధించి ఉంటే.. 2021లోనే పోలవరం పూర్తయ్యేది. ఫలితాలు చూసేవాళ్లం. ఒక్క ఛాన్స్ అని వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మేం ఊహించిన దాని కంటే ఎక్కువ విధ్వంసం చేశారు. గత ప్రభుత్వం జీవోలను కూడా ఆన్‌లైన్‌లో ఉంచలేదు. కాగ్‌కు కూడా నివేదికలు ఇవ్వలేదు. విభజన నష్టం కంటే గత ఐదేళ్లలోనే ఎక్కువ నష్టం జరిగింది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు పారిపోయేందుకు సిద్ధంగా లేనని చెప్పాను. ఇప్పుడు భావి తరాలకు మేలు చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం.

**వినూత్న రీతిలో దోపిడీ...** గత ఐదేళ్లలో వినూత్నమైన రీతిలో దోపిడీ చేశారు. వాళ్ల దోపిడీ కొనసాగించేందుకు వ్యవస్థలను కూడా నాశనం చేశారు. వైకాపా చేసిన తప్పులు, అప్పులు రాష్ట్రానికి శాపంగా మారాయి. స్కామ్‌ల కోసమే స్కీమ్‌లు అమలు చేశారు. అమరావతి గొప్ప నగరంగా తయారుకాకుండా ఐదేళ్లు అడ్డుకున్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరాన్ని దెబ్బతీశారు. నదుల అనుసంధానం పూర్తయితే రాష్ట్రంలో కరవు అనేదే ఉండదు.

**మద్యంపైనా ఇంత అవినీతా?..** పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోతే రెండేళ్లపాటు పట్టించుకోలేదు. వైకాపా ప్రభుత్వ విధానాలతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కోల్పోయాం. తప్పుడు విధానాలతో విద్యుత్ కొన్నారు. ఆ సంస్థలను నష్టాల్లోకి నెట్టారు. గ్రామాల్లో ఉచితంగా లభించే ఇసుకపై వ్యాపారం చేసుకున్నారు. మద్యంపైనా ఇంతలా అవినీతి చేస్తారని మేం ఊహించలేదు. మద్యంపై రూ.25 వేల కోట్లు అప్పు తెచ్చారు. చెత్తపైనా పన్ను వేసి ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టారు. ఐదేళ్లపాటు హింసా రాజకీయాలు, కక్షపూరిత కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యర్థిని దెబ్బతీసేందుకు అనేక పనులు చేశారు.

**మహిళలను కించపరిస్తే సహించం...** కన్నతల్లి శీలాన్ని శంకించేలా పోస్టులు పెట్టించారు. ఆడబిడ్డలను కించపరిచేలా పోస్టులు పెడితే ఉపేక్షించం. అవినీతి, అక్రమాలు చేసేందుకు కొందరు రాజకీయాల్లోకి వచ్చారు. మహిళలను కించపరిచేలా కూటమి నేతలెవరూ పోస్టులు పెట్టరు.. పెట్టించబోరు. ఒక వేళ అదే జరిగితే సొంతవాళ్లని కూడా చూడకుండా కఠినంగా వ్యవహరిస్తాం.

**నా దగ్గర డబ్బుల్లేవు.. నూతన ఆలోచనలున్నాయ్**

గత ప్రభుత్వ హయాంలో ప్రైవేటు పెట్టుబడులు రాలేదు. పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు వెళ్లాయి. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అధికారులు జైలుకెళ్లారు. గత ప్రభుత్వం ఆస్తులు తాకట్టుపెట్టి అప్పులు తెచ్చింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరంతరం శ్రమిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. ప్రజలు ఇచ్చిన గెలుపు వల్ల దిల్లీలో మన పరపతి పెరిగింది. నా దగ్గర డబ్బుల్లేవు.. నూతన ఆలోచనలు ఉన్నాయి. నూతన ఆలోచనలతో సంపద సృష్టిద్దాం. పేదలకు పంచుదాం. సంవత్సరానికి రూ.33 వేల కోట్ల పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. 64.50 లక్షల మందికి ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ఆడబిడ్డల భద్రతకు భరోసా ఇస్తాం. ప్రజా సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని చంద్రబాబు అన్నారు.

---

# ఈ గడ్డ.. దేవాలయాలకు అడ్డా..

### ప్రతి 10 అడుగులకో టెంపుల్

**సాధారణంగా ఏ ఊర్లో అయినా.. పట్టణాల్లో అయినా... దేవాలయాలు అక్కడ ఒకటి.. ఇక్కడ ఒకటి అన్నట్లుగా ఉంటాయి. కానీ.. జగ్గయ్యపేటలో మాత్రం ఎక్కడ చూసినా దేవాలయాలే దర్శనమిస్తాయి. అంతేకాదు.. అక్కడ వివిధ రకాల ఆలయాలు ఎంతో ప్రత్యేకతలను కలిగి ఉంటాయి. అందుకే ఆ పట్టణం.. టెంపుల్ టౌన్‌గా పేరుగాంచింది.**

ఆ పట్టణంలో ఎటు చూసినా.. దేవాలయాలే కనిపిస్తాయి.. ఏ వీధి చూసినా ఆలయ గోపురాలే దర్శనమిస్తాయి.. అక్కడ ఇప్పటికే పూర్వీకులు నిర్మించిన దేవస్థానాలు 100కి పైగా



ఉంటే.. ఇప్పుడు కొత్తగా మరో 50కి పైగా దేవాలయాలు కొత్తగా నిర్మించారు. అంతటితో ఆగకుండా మరిన్ని ఆలయాలు నిర్మిస్తున్నారు. మరోవైపు.. శిథిలావస్థలో ఉన్న దేవాలయాలను సైతం కోట్ల రూపాయలతో పునర్నిర్మిస్తున్నారు. ఇంతకూ ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఆ గ్రామం మరేదో కాదు.. అది ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట. రెండు తెలుగు రాష్ట్రాల్లో మరెక్కడా లేనటువంటి పూర్తిగా వెండితో నిర్మించిన సిల్వర్ టెంపుల్స్ కూడా జగ్గయ్యపేటలోనే ఉన్నాయి. టెంపుల్ సిటీగా పేరుగాంచిన జగ్గయ్యపేటలో పది అడుగులకు ఓ దేవాలయం ఉంది. అంతేకాదు.. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు నిర్మించిన పలు ప్రాచీన దేవాలయాలు కూడా ఉన్నాయి. వీటితో పాటు శివ, శైవ క్షేత్రాలతో పాటు ఆంజనేయస్వామి దేవాలయాలు కూడా ఎక్కువే ఉన్నాయి. మరోవైపు.. జగ్గయ్యపేటలో రామాలయాలు, సాయి మందిరాలు, దుర్గా మాతా ఆలయాలు కూడా ఉన్నాయి. ఇక్కడ మరో ప్రత్యేకత ఏంటంటే.. స్మశానానికి సమీప ప్రాంతంలో కూడా దేవాలయాలు ప్రణమిళు ్లతున్నాయి. ఇక.. జగ్గయ్యపేటకు కూతవేటు దూరంలో ఉత్తర వాహినిగా కృష్ణా నది తీరాన ముక్త్యాలలో భవాని సమేత ముక్తేశ్వరస్వామి, వేదాద్రిలో పంచ నరసింహ క్షేత్రాలు, పగలు భక్తులు, రాత్రిళ్ళు నాగసర్పాలు పూజించే తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి క్షేత్రం, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ క్షేత్రం జగ్గయ్యపేటలో ఎంతో ప్రసిద్ధిగాంచాయి. మొత్తంగా ఎటు చూసినా దేవాలయాలతో దర్శనమిచ్చే.. జగ్గయ్యపేటను టెంపుల్ టౌన్ అని పిలవడం కరక్టే కదా...

### ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఎత్తేస్తాం

**(మొదటిపేజి తరువాయి)** వయో పరిమితిని పెంచేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ ఎడ్యుకేషన్‌లో ఉపాధ్యాయుల్ని భాగస్వామ్యం చేస్తామని నారా లోకేశ్ తెలిపారు.

---

# గాడిద పాలు లీటర్ రూ.1,600..

## నెలకు లక్షల్లో ఆదాయం.. కట్ చేస్తే...

**డాంకీ ప్యాలెస్ పేరుతో కొత్త మోసం వెలుగులోకి వచ్చింది. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కోట్ల రూపాయల కుంభకోణానికి తెర లేపారు. డాంకీ మిల్క్ తో లాభాలే లాభాలు అంటూ తెలుగు రాష్ట్రాల రైతుల నుంచి కోట్లల్లో వసూలు చేసింది ఓ ముఠా.**

బాబు ఉలగనాథం, గిరి సుందర్, సోనికా రెడ్డి, బాలాజీ, డాక్టర్ రమేష్ కుమార్%ో% 2022లో ఈ ఐదుగురు ముఠాగా ఏర్పడి డాంకీ ప్యాలెస్ పేరుతో వందలాదిమంది రైతులను నిలువునా ముంచేశారు. తమిళనాడు తిరునల్వేలిలో ఈ డాంకీ ప్యాలెస్ స్కీమ్ పేరుతో స్కామ్‌కి తెర లేపారు. డాంకీ ప్యాలెస్ పేరుతో ఫ్రాంచైజీలు అంటూ గాడిదలను రైతులకు అంటగట్టారు ఈ కేటుగాళ్లు. గాడిద పాలు తామే కొనుగోలు చేస్తామని చెప్పి, బాధితుల నుంచి లక్షల రూపాయలు గుంజి, ఆ తర్వాత చేతులు దులుపుకున్నారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర.. ఇన్ని రాష్ట్రాల్లో రైతులను నిలువునా ముంచేసింది ఈ ముఠా. అసలు వీళ్ల స్కామ్ ఎలా జరిగిందంటే... డాంకీ ప్యాలెస్ ఫ్రాంచైజీల పేరుతో స్కామ్‌కు తెరలేపారు. ఒక్కో గాడిదను రూ. 80 వేల నుంచి లక్ష వరకు అమ్మారు. డాంకీ మిల్క్ లీటర్ రూ. 1,600కి కొనుగోలు చేస్తామన్నారు. ప్రతి నెల లక్షలు వస్తాయన్నారు. 2 నెలల పాటు గాడిద పాలు తీసుకెళ్లారు. ఆ తర్వాత డబ్బివ్వకుండా ముఖం చాటేశారు. చెక్కులిచ్చి కనపడకుండా చెక్కేశారు. ఈ లెక్కన తెలుగు రాష్ట్రాల్లో సుమారు 100మందికి టోకరా వేశారు. తెలుగు రాష్ట్రాల్లోనే రూ. 100 కోట్ల దోపిడి జరిగినట్లు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఇలా అన్ని రాష్ట్రాల్లో కలిపి 400మంది డాంకీ ప్యాలెస్ బాధితులు ఉన్నారు. ఒక్కో రైతు 30 నుంచి 50 గాడిదలను కొనుగోలు చేశారు. అంటే సుమారుగా రూ. 30 లక్షల నుంచి 50 లక్షల దాకా పెట్టుబడి పెట్టారు. పైసా రాకపోగా, ఇప్పుడు గాడిదల పోషణ భారం కూడా తమ మీదే పడిందని బాధితులు వాపోతున్నారు. ఇక ఫ్రాంచైజీ కోసం ఒక్కొక్కరి నుంచి 5 లక్షల రూపాయలు వసూలు చేశారని, గాడిదల పోషణ, పాలు పితకడం గురించి క్లాసుల పేరుతో మరో 50 వేలు వసూలు చేశారని బాధితులు బావురుమంటున్నారు.




---

### సమగ్ర కులగణన సర్వేలో మీరిచ్చే

# సమాచారం గోప్యమేనా..?

తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు సమగ్ర కులగణనను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 1.17 కోట్లకు పైగా ఇళ్లను గుర్తించి మొదటి దశలో వాటికి స్టిక్కర్లు అంటించారు. రెండో దశలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నారు. మొత్తం 8 పేజీల్లో 56 అంశాలకు సంబంధించి 75 ప్రశ్నల ద్వారా సమాచారం సేకరిస్తున్నారు. అయితే ఇందులో ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య ఇలా అన్ని అంశాలకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. ఆస్తి వివరాలు అందులో స్థిరాస్తులు, చరాస్తులు, అప్పులు, ఒకవేళ రాజకీయ నేపథ్యం ఉంటే ఎటువంటి నేపథ్యం, విద్యార్హతలు ,కులం ,మతం ,మాతృభష ఇలా మొత్తం సమాచారం సేకరిస్తున్నారు. ఓ రకంగా చెప్పాలంటే మీకు సంబంధించిన ప్రతి సమాచారం ప్రభుత్వం సేకరిస్తుంది. బ్యాంక్ అకౌంట్, పాస్బుక్ ఉందా లేదా ఇలాంటి సమాచారం కూడా ప్రభుత్వం సేకరిస్తుంది. అందుకే ప్రజలకు తామిచ్చే సమాచారంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమాచారం సేకరించిన తర్వాత ప్రభుత్వం నుంచి తమకు వచ్చే పథకాలు కొన్నింటిని తీసేస్తారనే అపోహలు ఉన్నాయి. అంతేకాకుండా సమాచారం వివిధ దశల్లో ప్రభుత్వానికి చేరుతుంది కాబట్టి గ్రౌండ్ లెవెల్ లో పనిచేసే ఎన్యుమరేటర్లుగా ప్రభుత్వ సిబ్బంది సమాచారం సేకరిస్తున్నారు. ఈ సమాచారం అంత ప్రభుత్వం వద్దకు చేరిన తర్వాత దీన్ని కంప్యూటర్లో భద్రపరుస్తారు. 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం అంతా కూడా కేవలం కోడ్ రూపంలో మాత్రమే నమోదు చేస్తున్నామని ప్రభుత్వం పదేపదే చెబుతోంది. ఉదాహరణకు మీకు స్థిర చరాస్తులు ఉన్నాయా అనే కాలంలో ఉన్నాయి అంటే ఒక కోడ్ లేవు అంటే ఇంకో కోడ్ తో నమోదు చేస్తున్నారు. అంతే తప్పితే స్థిరాస్తులు చరాస్తులు పూర్తి వివరాలు సేకరించట్లేదు. బ్యాంక్ ఎకౌంట్ కు సంబంధించిన వివరాల కాలంలో బ్యాంక్ అకౌంట్ ఉందా లేదా అని మాత్రమే కోడ్ రూపంలో నమోదు చేస్తున్నారు తప్పితే బ్యాంక్ అకౌంట్ వివరాలు అడగటం లేదు. అయితే చాలామందికి తాను ఇచ్చే ఆధార్ నెంబర్ భద్రతపై అనేక అనుమానాలు ఉన్నాయి. దానికి కూడా ప్రభుత్వం సమాధానం చెప్పింది. ఆధార్ అనేది కేవలం ఆప్షనల్ మాత్రమే. ఆధార్ నెంబర్ కచ్చితంగా ఇవ్వాల్సిన అవసరం లేదు కానీ ఆధార్ నెంబర్ ఉంటే ప్రభుత్వ పథకాలు అందించేందుకు సులువుగా ఉంటుంది. ఒకవేళ ఎవరికైనా ఆధార్ నెంబర్ ఇవ్వటం ఇష్టం లేకపోతే ఏన్యుమరేటర్లు తీసుకోరు. సమాచార సేకరణలో ప్రజలు ఏ సమాచారాన్ని చెబితే ఆ సమాచారం మాత్రమే నమోదు చేస్తున్నామని మంత్రులు పదేపదే చెబుతున్నారు. సమాచారం సేకరించేటప్పుడు ఎన్యుమేటర్లు ఎవరూ కూడా పౌరులను సమాచారం కోసం బలవంత పెట్టరని ప్రభుత్వం స్పష్టం చేసింది. సమాచారం సేకరించే ప్రతి దశలో గోప్యత తో పాటు సమాచార భద్రత ఉండేలా సమాచారం సేకరించేటప్పుడు కేవలం ఉంది లేదు అనే సమాచారాన్ని కోడ్ రూపంలో మాత్రమే సేకరిస్తున్నామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నారు. ఈ డేటా ప్రభుత్వానికి చేరిన తర్వాత దాన్ని డిజిటలైజ్ చేసి కంప్యూటర్లో భద్రపరుస్తామని ఆ సమాచారాన్ని యాక్సిస్ చేసే అవకాశం ప్రభుత్వంలో కేవలం ఒకరు లేదా ఇద్దరికీ మాత్రమే ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.. కాబట్టి పౌరులకు ఎటువంటి సందేహాలు లేకుండా తమ సమాచారాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వం వద్ద పూర్తి సమాచారం ఉంటే భవిష్యత్తులో నూతన పథకాలను రూపకల్పన చేసేందుకు, సరైన అర్హులను గుర్తించేందుకు, అమలు చేసేందుకు, పారదర్శకత పాటించేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది.






---

# ప్రైవేట్ ఆస్పత్రి తిక్కకుదిర్చిన వినియోగదారుల ఫోరం..

### రూ.30 లక్షలు జరిమానా!

**నిర్లక్ష్యంగా వైద్యం చేసి వ్యక్తి ప్రాణాలు హరించిన ప్రైవేట్ ఆస్పత్రికి గుంటూరు వినియోగదారుల ఫోరం తగిన శాస్తి చేసింది. కేవలం ఏడాది కాలంలోనే విచారణ జరిపి భారీగా జరిమానా విధించింది. అసలేం జరిగిందంటే..**

**గుంటూరు, నవంబర్ 15:** ఓ ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాకంపై వినియోగదారుల ఫోరం ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై రూ.30 లక్షల నష్టపరిహారం అందించాలని ఆదేశించింది. ఈ తీర్పు స్థానికంగా కలకలం రేపింది. ఏడాదిన్నరలోనే తీర్పు రావడంపై అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసలేం జరిగిందంటే.. గుంటూరు %=ుజ% కాలనీలోని గాంధీనగర్ కు చెందిన షేక్ జానీ కారు సీట్ల మరమ్మత్తు పనులు చేస్తుంటాడు. గుంటూరులో పనులు తక్కువుగా ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి ప్రాంతానికి వెళ్లి అక్కడ పనులు చేస్తుండేవాడు. ఈ క్రమంలోనే 2022 నవంబర్‌లో తీవ్ర అనారోగ్యం పాలయ్యాడు. విపరీతమైన కడుపునొప్పి రావడంతో నవంబర్ 9వ తేదిన భువనగిరిలోని నిర్మలా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు స్కానింగ్ చేయించాలంటూ రాయల్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ కు పంపారు. రాయల్ డయాగ్నో స్టిక్స్ సెంటర్ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా 24 గంటల కడుపు నొప్పితో పాటు గాల్ బ్లాడర్ లో కూడా రాళ్లు ఉన్నాయని గుర్తించారు. వెంటనే ఆపరేషన్ చేయాలని రోగికి సూచించారు. 24 గంటల కడుపునొప్పితో పాడు గాల్ బ్లాడర్ తొలగింపు ఆపరేషన్లను రెండింటినీ ఒకేసారి నిర్వహించారు. అదే నెల 13వ తేదీన జానీని డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించారు. తర్వాత రోజు నొప్పి ఎక్కువుగా ఉండటంతో తిరిగి నిర్మలా ఆసుపత్రికి జానీ వచ్చాడు. 5 రోజుల పాటు వైద్యం అందించిన వైద్యులు మరల డిశ్చార్జ్ చేసి పంపించారు. అయితే నొప్పి తగ్గకపోవడంతో అనుమానం వచ్చిన జానీ.. ఈసారి మానస ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు ఇన్ఫెక్షన్ ఉన్నట్లు చెప్పారు. దీంతో జానీని హైదరాబాద్ వెళ్లి మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు మానస ఆసుపత్రి వైద్యులు. ఆర్థికంగా ఇబ్బందులు ఉండటంతో జానీని కుటుంబ సభ్యులు అదే నెలలో గుంటూరులోని జీజీహెచ్ కి తీసుకొచ్చి జాయిన్ చేశారు. అక్కడ చికిత్స తీసుకుంటూనే 2024 జనవరిలో జానీ చనిపోయాడు. అయితే నిర్మలా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే జానీ చనిపోయాడంటూ అతని కుటుంబ సభ్యులు లాయర్ ద్వారా నోటీసులు పంపిచారు. అయినప్పటికీ ఆసుపత్రి వైద్యులు స్పందించలేదు. దీంతో వారు గుంటూరులోని వినియోగదారుల ఫోరంలో కేసు వేశారు. వాదనల అనంతరం కమీషన్ వైద్య ఖర్చుల కింద రూ.30 వేలు, నష్టపరిహారంగా రూ.30 లక్షలు, మానసిక ఒత్తిడికి గురిచేసినందుకు మరో రూ. పదివేలు కలిపి బాధిత కుటుంబానికి అందించాలని తీర్పు చెప్పింది. ఈ మొత్తాన్ని 6 వారాల్లోగా చెల్లించాలని కూడా స్పష్టం చేసింది. దీనిపై బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.



కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి

# ప్రత్యేక పూజలు

**యాడికి నవంబర్ 15 సూర్య న్యూస్** మండలంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఉదయం





సుప్రభాత సేవ గంగా పూజ పంచామృతాభిషేకము వెండి చీర (కవచంతో )పూజా కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం ప్రతి నెల అలాగే శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమం 21 దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. సాయంకాలం 6 గంటలకు లలితా సహస్రనామావళి కుంకుమార్చన పల్లకి సేవ కోటి వత్తులతో కార్తీక దీపాన్ని వెలిగించి అనంతరం వెన్నెల భోజనాన్ని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దాదాపుగా 400 మందికి విందు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## అపోహలు వీడండి అభివృద్ధికి... సహకరించండి : ఈవో గోపాల్

**పామిడి నవంబర్ 15 సూర్య న్యూస్** పట్టణంలో ఎన్నికల సమయంలో పట్టణ ప్రజలు రోడ్డు విస్తరణ చేయాలని యువ నాయకుడు ఈశ్వర్ కి ఎన్నికల సమయంలో



తెలియజేశారు ఆరోజు మాట ఇచ్చారు కాబట్టి ఇప్పుడు ఇప్పుడు మాట నిలుపుకొని ప్రజా శ్రేయస్సు కోసమే గుంతకల్ నియోజకవర్గం గుమ్మనూరు జయరాం పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో కొంతమంది దుకాణాల వారు అపోహాలో ఉండి అభివృద్ధికి సహకరించకుండా ధర్నాలు దీక్షలు చేస్తామని చెబుతుండడం చాలా విడ్డూరంగా ఉంది ఎందుకంటే పంచాయతీ స్థలములో మరియు ఆర్ఎన్బి స్థలాల్లో కొన్ని సంవత్సరాల నుండి మీరు నివాసముంటున్నారు ఎప్పుడే గాని మిమ్మల్ని మాకు అడ్డంగా ఉందని పంచాయతీ వారు ఎప్పుడు మీ దగ్గరికి వచ్చి చెప్పింది ఇప్పుడు రోడ్డు విస్తరణ కావాలని పామిడి ప్రజలు అంటుంటే కొంతమంది మాత్రం మాకు ఇబ్బందిగా ఉంటుందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు ఎందుకంటే గుత్తి గార్లదిన్నె వజ్రకరూరు పెద్దవడుగూరు రోడ్ లో రోడ్డు విస్తరణ చేసిన తర్వాత వ్యాపారాలు చాలా అభివృద్ధి చెందడమే గాక అన్ని రకాల పట్టణం కూడా అభివృద్ధి చెందింది మన పామిడి పట్టణం కూడా అన్ని రకాల అభివృద్ధి చెందుతుందని ఈవో గోపాల్ మీరు కచ్చితంగా అపోహాలు వీడి సహకరిస్తే మీకు ఖచ్చితంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చెప్పి మీకు ఎక్కడా ఏ కుటుంబం కూడా ఇబ్బందులు పడకుండా అన్ని రకాల ఇల్లు లేని వారికి కచ్చితంగా స్థలాలు ఇప్పించే మార్గం చేస్తాం రోడ్డు విస్తరణ అయితే ట్రాఫిక్ సమస్య కూడా ఎక్కడ రాకుండా అందరికీ బాగుంటుంది కనుక ప్రతి ఒక్కరూ పంచాయతీ స్థలాలు మీరు ఏమైనా రోడ్డుకు అడ్డంగా ఉంటే స్వచ్ఛందంగా మీరే సహకరిస్తే మీకు కూడా కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఈవో గోపాల్ తెలియజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన

## టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ బ్యూరో జగ్గంపేట నవంబర్ 15 సూర్య న్యూస్** రాష్ట్ర సచివాలయంలో టీటీడీ బోర్డు మెంబర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు



తెలియజేసి ఘనంగా సత్క రించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చంద్రబాబు నాయు డుతో తనకు ఉన్న అనుబం ధాన్ని చిత్ర రూపంలో మేమం టూ గా అందించి శ్రీవారి లడ్డు ప్రసాదం చంద్రబాబుకు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా చంద్రబాబు జ్ఞాపికలో ఉన్న ఫోటోలు ఒక్కొక్కటిగా తిలకించి ఎప్పుడు ఎక్కడ తీయించుకున్న విషయాలను నెహ్రూ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 74 సంవత్సరాల వయసులో నాకు ఆ భగవంతుడు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేయాలని ఈరోజు ఆయనను కలవడం జరిగిందని ఆయనతో గత 40 సంవత్సరాలుగా నాకున్న అనుబంధాన్ని చిత్ర రూపంగా తీర్చిదిద్ది ఒక ఫోటో ఫ్రేమ్ లో నిక్షిప్తం చేసి అందించామని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ...

## నమోదు కార్యక్రమం

**తాళ్ళపూడి నవంబర్ 15 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న అన్నదేవరపేట గ్రామము లో గురువారం రాత్రి 9 గంటలవరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



జరిగింది. ఈ సందర్భంగా కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుంచి పార్టీ సభ్యత్వాలు చేయించడంలో భాగంగా పల్లి ప్రకాష్ రాజు , కొండే అనిల్ కుమార్ ,పల్లి చందు సహకారంతో పార్టీ సభ్యత్వ నమోదు జరిపించడం జరుగుతుందని ఇప్పటి వరకు 50 మంది సభ్యత్వాలు జరిగింది మరిన్ని సభ్యత్వ నమోదులు చేయించి పార్టీ బలోపేతానికి,అలానే పేదలకు ఇన్సూరెన్స్ చేయించడంలో ప్రధాన పాత్ర పోషిస్తూ గాంధీబొమ్మ వీధి ప్రజానీకం సభ్యులు టీడీపీ పై ఉన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు అంటు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి స్నానాలకు పోటెత్తిన భక్తులు

**పెదన నవంబర్ 15 సూర్య న్యూస్:** కార్తీక మాసంలో సముద్రంలో పుణ్య స్థానంలో ఆశ్రయించేందుకు భక్తులు మంగినపూడి బీచ్ కి ఉదయం నుంచి పోటెత్తారు. సముద్రంలో తర్పణాలు వదిలి సూర్య నమస్కారాలు చేసి స్నానం ఆచరించి దగ్గర్లోనే ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో 12 బావులలో పుణ్య స్థానాలు ఆచరించారు. శుక్రవారం ఉదయమే దేవాలయాల్లో భక్తులు బార్లు తీరారు. కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలను చేసేందుకు ఉదయం నుండే కిటకిటలాడారు. బందరు లోని చిలకలపూడిలో వేంచేసియున్న శ్రీ పాండురంగ స్వామి వారిని దర్శించుకునేందుకు వేలాది మంది తరలి వెళ్లారు. సముద్రంలో పుణ్యం స్థానాలు ఆశ్రయించిన అనంతరం పాండురంగ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బార్లు తీరారు. దేవాలయం వారు భక్తుల కోసం ఏర్పాటుచేసిన స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు. పెడనలోని శ్రీ గంగా పార్వతీ సమిత అగస్త్యశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా స్వామివారి దర్శనార్థం బారికెట్లను ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో టి మోహనరావు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. పెడన లోనే ఉన్న శ్రీ గంగ



పార్వతీ సమిత అగస్తీశ్వర స్వామి దేవాలయం పైడమ్మ అమ్మవారిని చిన్న పైడమ్మ అమ్మవారిని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయాన్ని భక్తులు ఉదయం నుండే బార్లు తీరారు. పెడన నియోజకవర్గం లోని నావి మండలాల్లోనూ శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. పెడనఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కార్తీక పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆశ భావన వ్యక్తం చేశారు. కృష్ణజిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక రాము జిల్లాలోని ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్తీకదీపంల ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగొందాలని ఆశ భవాని వ్యక్తం చేశారు. వైయస్ఆర్ సీపీ నాయకులు వై రామ సుధీర్, జనసేన నాయకులు పంచకర్ల సురేష్, బిజెపి రాము తదితరులు పాల్గొన్నారు.

## చర్చి ప్రారంభోత్సవం

**జగ్గయ్యపేట నవంబర్15 సూర్యన్యూస్** మండలంలోని ముక్త్యాల గ్రామంలో నూతనముగా నిర్మించిన షారోను క్రీస్తు ప్రార్ధన మందిరము శుక్రవారం ప్రారంభించారు. ఈ



ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగ్గ య్యపేట నియోజకవర్గ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు మాట్లాడుతూ దేవుని సేవ చేయడం చాలా అదృష్టంగా భావి స్తున్నానని, దేవుడు చెప్పిన విదంగా అందరూ సన్మార్గంలో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్, పట్టణ వైసీపీ మాజీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, నంబూరి రవి, లాహోరి బద్దు నాయక్ ,సూరిబాబు,పింగళి నరసింహారెడ్డి, యేసుపాదం, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలతో తెదేపా బ్యానర్ మోపిన

## ఆలూరు సర్పంచ్

సుమోటోగా కేసు నమోదు చేయలని డిమాండ్

**ఆలూరు నవంబర్ 15 సూర్య న్యూస్ :** ఆలూరు సర్పంచ్ అరుణదేవి బళ్లారి రోడ్డు లో ఉన్న తన సమీప బంధువు అయిన బెంగళూరు కిశోర్ ఇంట్టి దగ్గర నుండి అంబేద్కర్



సర్కిల్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు 12 సంవత్సరాలలోపు బడి పిల్లల చేత ఆలూరు సర్పంచ్ అరుణ దేవి తనకు తెలుగు దేశం పార్టీ లో తెలుగు దేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆలూరు ఇంచార్జి పదవి నుంచి తొలగించాలని ర్యాలీ చేయించి పిల్లల కు కూలి రూపంలో తల్లిదాడ్రులకు డబ్బులు ఇచ్చినట్లు ప్రజలు మాట్లాడుకుంటున్నారు పార్టీ నాయాలతో కాకుండా బడికి వెళ్లే చిన్నపిల్లలతో ర్యాలీ నిర్వహించడం తో రోడ్డు మీద ఉన్న ప్రజలు సర్పంచ్ కు ఏదైనా పార్టీలో అన్యాయం జరిగితే పార్టీలో ఉన్న పెద్దలకు చెప్పుకోవాలని తనకు అన్యాయం జరిగిందని బడికి పోయే పిల్లలచేత పార్టీ జండలు బ్యేనర్లు మోపడం ఏమిటని ప్రజలు ముక్కన వేలు వేసుకున్నారు. పిల్లల చేత పార్టీ బ్యానర్, జండాలతో లతో ర్యాలీ చేయించిన ఆలూరు సర్పంచ్ అరుణ దేవి, బెంగుళూరు కిషోర్, చిప్పగిరి తెదేపా మండల కన్వీనర్ షేక్షవాలి, కమ్మరచేడు మాజీ ఎంపీటీసీ మద్దిలేటి యాదవ్ లపై బాలల హక్కు చట్టం కింద విద్య శాఖ, పోలీస్ శాఖ అధికారులు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుని పై

## చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున డిమాండ్

**హొలగుంద నవంబర్ 15 సూర్య న్యూస్:** మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థిని వెన్నెలను చితకబాదిన ఉపాధ్యాయునిపై శాఖ పరమైన చర్యలు



తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మం దల నాయకులు మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుని పై అమానుషంగా వీపుపై ఎర్రగా కందిపోయేలా వాతలు పడేలా కొట్టిన ఉపాధ్యా యునిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు తప్పు చేస్తే ఇలా గొడ్డును బాదినట్లు ఎర్రగా వాతలు పడేలా కొడతారా అని ఆయన ప్రశ్నించారు. అభం శుభం తెలియని చిన్న పిల్లల పై ఎవరిదో ఏదో కోపం ఉంచుకొని ఇలా విద్యార్థులపై తమ ప్రకోపాన్ని చూపితే ఎలా అని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన మండల విద్యా శాఖ అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆ ఉపాధ్యాయునికే వత్తాసు పలకడం ఏంటని వారు ప్రశ్నించారు. కావున పెద్దహ్యాట ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయుని పై చర్యలు తీసుకొని, విద్యార్థినికి మరియు వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు కోరారు.

40 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు మరియు

## డ్రైనేజీ పనులు ప్రారంభం

**మంత్రాలయం నవంబర్ 15 సూర్య న్యూస్** మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి సహకారంతో పల్లెల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మండలం మాధవరం



గ్రామంలో 40 లక్షల రూపాయల నిధులు మంజూరైన సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టిన మాధవరం మాజీ సర్పంచ్ ఎన్. రఘునాథ్ రెడ్డి మరియు గ్రామ పంచాయతి సెక్రటరీ వేణుగోపాల్ అనంతరం రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి సహకారంతో మన మంత్రాలయం పల్లెల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని. అలాగే కూటమి ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గత వైసీపీ హయంలో గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి లేక ఎన్నో ఇబ్బందులు పడిన ప్రజలు ఈ అభివృద్ధి పనులు చూసి సంతోషం వ్యక్తం చేస్తురన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ, ఉరుకుందు, భీమారెడ్డి, నాగరాజు, సిద్ధయ్య, ఈరన్న,ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో

# అంగన్వాడి శాశ్వత భవనం నిర్మించాలని కాలనీవాసుల విన్నపం

**హొళగుంద నవంబర్ 15 సూర్య న్యూస్:** హొళగుంద మండల కేంద్రంలోని 4 వ వార్డులో గల 9 సెంట్ల ప్రభుత్వ స్థలం నిరుపయోగంగా ఉందని, ఈ స్థలంలో శాశ్వత అంగన్వాడి భవనం కానీ, ప్రాథమిక పాఠశాల భవనం కానీ నిర్మించాలని నాలుగవ వార్డు కాలనీవాసులు హొళగుంద పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ కు, మండల అభివృద్ధి అధికారిణి విజయ లలిత కి, డిప్యూటీ తహసిల్దార్ కు నిజాముద్దీన్ కు వేర్వేరుగా వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ హొళగుంద మండల కేంద్రంలోని 4 వ వార్డులో గల 9 సెంట్ల ప్రభుత్వ స్థలంలో చెత్తా చెదారం పేరుకోని పోయిందని, దీనివలన కాలనీలో దోమలు,ఈగలు ఇళ్లలో చేరి ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న స్థలంలో చెత్తా చెదారం, రోడ్డుపైనే పడేయడం వల్ల ఈ రోడ్డు పై






తిరగడానికి కూడా చాలా ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఈ స్థలంలో ప్రభుత్వ అంగన్వాడీ భవనం కానీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కానీ ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని వారు అన్నారు. 4 వ వార్డు నందు ప్రభుత్వ అంగన్వాడీ భవనం లేక గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లేక ఇక్కడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సదరు స్థలంలో అంగన్వాడీ భవనము కానీ, ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల కానీ ఏర్పాటు చేయాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు కాలనీవాసులు అబ్దుల్ ఖాదర్, తాహెర్, చాంద్ భాషా, సిబిఎన్ ఆర్మీ, తెదేపా యువ నాయ కుడు మోయిన్,సద్దాం, వాహీద్,ఉజేర్, ఉజెఫా, అబ్దుల్లా, ఖలీల్, నూరుల్లా, మహమ్మద్ గౌస్, జుబేర్, మతిన్, నజీర్, వారిస్, సత్తార్, సుభాన్, ఆదం, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు వ్యవసాయం వైపు

## మొగ్గు చూపాలి

-జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

**మహానంది నవంబర్ 15 సూర్య న్యూస్:** గిరిజన రైతులు వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని నంద్యాల జిల్లా వ్యవసా య అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది చెంచులక్ష్మి గూడెంలో జన్ జాతీయ గౌరవ దివాస్ సంద ర్భంగా గిరిజన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకు సంబంధించిన యాజమాన్య పద్ధతుల గురించి, సాంకేతిక సలహాల గురించి, ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిస్తామన్నారు. మంచి రకాలను సాగు చేసి అధిక దిగుబడులను పొందాలని తెలిపారు. అనంతరం మినుము – వి.బి. ఎన్ 8 రకం నాలుగు కేజీల మినీ కిట్ల విత్తనాల 25 ప్యాకెట్లలను ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు ఉచితంగా అందజే శారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ మేనేజర్ మోహన్ రాజ్, మార్కెటింగ్ ఆఫీసర్ మహేష్, గ్రామ వ్యవసాయ సహా యకులు వసుంధర, రాజేశ్వరి,గిరిజన రైతులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 16 నవంబర్, 2024

### కార్తీకపౌర్ణమిని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా

# పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**కార్తీకపౌర్ణమి సందర్భంగా శ్రీశైలంలో జ్వాలాతోరణం కార్యక్రమం**

**భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**పోలీస్ శాఖ హెచ్చరికలు, సూచనలు భక్తులు తప్పనిసరిగా పాటించాలి : జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల నవంబర్ 15సూర్య న్యూస్ :** నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్నీ శివాలయాలలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తుల రద్దీకి అనుగుణంగా ఎలాంటి



అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన పోలీసులతో ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలంలో జరుగు జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని,అంతేకాక భక్తులు వెళ్ళే క్యూ లైన్ లు,పార్కింగ్ ప్రదేశాలు,దేవాలయ పరిసరప్రాంతాలు పరిశీలించడం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ముఖ్యమైన కూడళ్ళలో సిబ్బందిని ఏర్పాటు చెయ్యడంతోపాటు సూచికలు (సైన్ బోర్డ్స్ ) ఏర్పాటు చెయ్యడం జరిగింది. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ప్రదేశాలు,పాతాలగంగా మెట్ల మార్గం తదితర ప్రదేశాలను పైన తెల్పిన ప్రాంతాలను స్వయంగా సందర్శించి అక్కడ తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించి సంబందిత అదికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పుణ్య స్నానాలను ఆచరించడానికి విచ్చేసే భక్తులు, యువకులు పోలీసువారి హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలీసులు సూచించే సూచనలు, హెచ్చరికలు ప్రజల రక్షణ, భద్రత కొరకే అని గ్రహించాలన్నారు. భక్తులు వారితోపాటు వారి పిల్లలను పుణ్యస్నానాలు ఆచరించడానికి తీసుకుని వచ్చినప్పుడు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతంలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. పోలీసు వారి సూచనలు పాటిస్తూ,ఆనందంగా, ఆహ్లాదకరంగా పుణ్య స్నానాలు ఆచరించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సంబంధిత ఇన్స్పెక్టర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన

**జగ్గయ్యపేట నవంబర్15 సూర్యన్యూస్** స్థానిక గ్రేడ్ 1 శాఖ గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు




చేశారు.ఈ పుస్తక ప్రదర్శనను జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ ప్రారంభించారు. ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు రోజు కొంత సమయం గ్రంధాలయం వచ్చే విధంగా అలవాటు చేయాలని సూచించారు.అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని గ్రూప్ 1గ్రూప్ 2 సంబంధించిన లేటెస్ట్ పుస్ బుక్స్ అందుబాటులో ఉన్నాయని,వాటిని వినియోగించుకోవాలని పోటీ పరీక్షలకు చదువుతున్న విద్యార్థులకు సూచించారు.నీటి కుళాయి కావాలని అడగగా వెంటనేఏర్పాటు చేస్తామని గ్రంథాలయ సంస్థకు రావలసిన గ్రంథాలయంసేస్స్ బకాయిలు వారం రోజుల్లో చెల్లిస్తామని తెలియజేశారు.అనంతరం కమీషనర్ ను గ్రంథాలయ సిబ్బంది సత్కరించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన సాహితి కార్యక్రమంలో కవి ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరావు శతక సాహిత్వం–సామాజిక ప్రయోజనం అనే అంశంపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి ఆలేటి ప్రభ ,రిటైడ్ ఎంప్లాయ్ విల్సన్ బాబు, శ్యామల ,రాము, రమేష్ పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో

# కార్తీక పౌర్ణమి వేడుకలు

**గోరంట్ల నవంబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలో గల సోగరాళ్ల వద్ద వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం కార్తిక పౌర్ణమి వేడుకలను ఘనంగా



నిర్వహించారు.అలాగే స్వామి వారికి ప్రత్యేక అలంకరణల తో పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సొగరాళ్ల అభయాంజనేయ స్వామి భక్తాదులు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమికి స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పూజా కార్యక్రమం,భజన కార్యక్రమం అలాగే అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహాయంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా గోరంట్ల మండలం శెట్టి చిన్నంపల్లి గ్రామానికి చెందిన నంజిరెడ్డి మరియు కొంతమంది దాతలు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సినీ నటుడు పోసాని కృష్ణ మురళీపై...

# పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 15 సూర్య న్యూస్ :** పట్టణం నందు టీవి5 చైర్మన్ బిఆర్ నాయుడుపై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసినటు వంటి సినీ నటుడు




నిర్మాత రచియుత పోసాని కృష్ణ మురళీ పై టీవి5 రిపోర్టర్ కాకనబోయిన శివరామ కృష్ణ (టీవి5 శివ) స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ నాగేశ్వరరావు కు ఫిర్యాదు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవి5 చైర్మన్ బిఆర్ నాయుడుపై పోసాని కృష్ణ మురళీ అసభ్య పదజాలంతో చైర్మన్ నిటీటీడీని అలా మాట్లాడటం మంచి పద్ధతి కాదని అన్నారు.విధ్వంసాలు రెచ్చగొట్టే ఇలాంటి వ్యక్తులను అసలు సహించకూడదన్నారు.కృష్ణ మురళీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని శివరామ కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ ప్రెస్ క్లబ్ మెంబర్ ముత్యాల సైదేశ్వరరావు శ్రీనివాసరావు వెంకట్రావు,శివాజీ బాబూరావు,రాకేష్ అన్నె పాగ శ్రీనివాసరావు స్థానిక విలేకర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం

**ప్రత్యేక జ్యోతులు వెలిగించి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త డి.సి ఈశ్వరయ్య**







**సోమందేపల్లి నవంబర్ 15 సుర్య న్యూస్** మండల కేంద్రం లోని శ్రీ చౌడేశ్వరి ఆలయంలో కార్తీక పౌర్ణమీ సందర్భంగ శ్రీ చౌడేశ్వరికి దీపోత్సవం నిర్వహించారు. తొగటవీర క్షత్రీయుల ఆరాధ్య దైవమైన,శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగ కార్తీకదీపం దీపోత్సవం జరిగింది,ఈ సందర్భంగ ఆలయ ధర్మకర్త, మాజీ సర్పంచ్ మాస్టర్ వీవర్ డి.సి ఈశ్వరయ్య దంపతులు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభేషకం చేయించి,అనంతరం ప్రత్యేకంగ చేయించిన అమ్మవారికి జ్యోతులు వెలిగించి, జ్యోతి ఉత్సవం ప్రారంభించారు, ఆ చౌడేశ్వరి అమ్మవారి ఆశీశ్సులు సోమందేపల్లి మండల ప్రజలందరికీ భక్తాదులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అలాగే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని స్మరించుకుంటున్నామని ఆలయ ధర్మకర్త డి.సి ఈశ్వరయ్య పేర్కొన్నారు.

# సూర్య న్యూస్ కథనానికి స్పందన

**రోడ్డుపై పడకేసిన డ్రైనేజీ మురికి నీరు శుభ్రం చేసిన అధికారులు**

**రాయదుర్గం నవంబర్ 15 సూర్య న్యూస్** డ్రైనేజీ మురుగనీరు రోడ్డుపై పడకేయడంతో సంబంధిత గ్రామంలో అనారోగ్య గ్రామంగా రూపుదిద్దుకుంటుంది. మొన్న జరిగిన






సూర్య ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ 7
రోడ్డులు లేక డ్రైనేజీలు లేక అస్తవ్యస్తం..!
పారుతున్న మురికినీరు...!
సూర్య
www.suryavelugu.in 15 Nov 2024 - Page 7

అనారోగ్య కారణంగా బాలుడు మృతి పారిశుద్ధ్యం పలుకేయడంతో దోమలు ఈగలు కారణంగా దోమల కొరకడంతో చిన్న పాటి పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు. రాయదుర్గం నియోజక వర్గంలోని కాశీపురం గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. రెండు రోజుల క్రితమేపడకేసిన పారిశుధ్యం కారణంగా విచిత్రమైన దోమలు చిన్నారులకు కొరకడంతో ఇప్పటికి ఇద్దరు చిన్నారులు అనారోగ్యంతో ఆస్పత్రి పాలై మరణించారు. దీంతో అధికారులు స్పందించి సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో ప్రచురణ కావడంతో సంబంధిత అధికారులు స్పందించి పడకేసిన మురికి నీటిని శుభ్రం చేయడం జరిగింది. గతంలో ఈ పడకేసిన మురికినీటి వల్ల ఎన్నో ప్రాణాలు అధికారులకు బలయినాయి. విద్యార్థులు ఇప్పటికే ఇద్దరు మరణించడంతో ఈ సమస్య అధికారులు స్పందించి రోడ్డుని శుభ్రపరచారు. విద్యార్థులు మరణించేంతవరకు అధికారులకు తమ వృత్తిపై ధ్యాస పెట్టరా అంటూ గ్రామ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాయదుర్గం నియోజకవర్గంలో పడకేసిన పారిశుద్ధ పనులు డ్రైనేజీ మురికి నీటిని శుభ్రపరిచి విష జ్వరాలు విష వాయువులు దోమలు ఈగలు వంటి క్రిమి రోగాలు వ్యాపించే వాటిని నిర్మూలించాలని ప్రజల కోరుతున్నారు ప్రజల ప్రాణాలు పోయేవరకు అధికారులు చిత్తశుద్ధి ప్రవర్తనంపై పలు సంఘాల నాయకులు మండిపడుతున్నారు ఇలా చిన్నారుల మరణాలు కాకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు విన్నవించారు.

## మెడిసిన్ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

**తాళ్ళపూడి నవంబర్ 15 సూర్య న్యూస్ :** రెండవ అంతస్తు నుంచి జారిపడి ఎమర్జెన్సీ పరిస్థితిలో ICU లో వైద్యం పొందుతున్న తాళ్లపూడి గ్రామస్థుడు కాటురి నాగార్జున కుమార్తె




కాటూరి తాప్సీకు (8వ తరగతి విద్యార్థి) మెడిసిన్, వైద్య ఖర్చుల నిమిత్తం మానవత తరపున 6 వేల రూపాయలు సంస్థ సభ్యులు 5 వేలు కలిపి మొత్తంగా 11 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనది ఆర్థిక సహాయం అందించిన మానవత సేవా సభ్యులు చంద్రయ్య మాష్టర్, 1,000 ,మునేశ్వరరావు,1,000 అంకెం సురేష్, 500 ,అప్పన హనుమంతరావు 500 ,సాయన సుబ్బారావు500 ,తుంపూడి నాగభూషణగుప్తా 500,చెరుకు ఆంజనేయులు,500, పెమ్మాడి దుర్గాప్రసాద్, 500 మొదలకు సభ్యులు ఉన్నారు.

### బాధిత ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం జరగకపోతే

# ఎక్కడికైనా సిద్ధం

**బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగరాజ్**

**రాయదుర్గం నవంబర్ 15 సూర్య న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని బ్రహ్మసముద్రం మండలంలో గత కొన్నివేలుగా అంకితభావంతో 18 ఏళ్లుగా శ్రమించి



గ్రామీణ కూలీలు వలసలు వెళ్లకుండా అధికారుల నియమ నిబంధనలను పాటిస్తూ అహర్నిశములు పనిచేసిన జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడం అన్యాయమని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగరాజ్ పేర్కొన్నారు. ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తున్న బి ఎస్.పి అడ్వకేట్ల ఫోరంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ అధికారులు నిమ్మకు నేరెక్కినట్టు వ్యవహరించడంపై రాజ్యాంగ బద్దకంగా పనిచేయాల్సిన అధికారులు, అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడం అన్యాయం అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం జరగకపోతే రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల సమక్షంలో వివిధ ప్రజాసంఘాల సహకారంతో ప్రభుత్వం పై ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# జాతీయ రహదారిపై అక్రమ రోడ్డు క్రాసింగ్ మూసివేత


**జగ్గయ్యపేట నవంబర్15 సూర్యన్యూస్** ఎట్టకేలకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్( తాతయ్య) చొరవతో జాతీయ రహదారిపై ఆటో నగర్ సమీపంలో వెంకట సాయి ఫుడ్ ప్లాజా



ఎదురుగా ఉన్న అక్రమ రోడ్డు క్రాసింగ్ శుక్రవారం మూతపడింది.మరో రెండు రోజుల్లో శాశ్వతంగా సిమెంట్ తో కట్టిస్తామని ఎమ్మెల్యే తాతయ్య తెలిపారు.ఈ క్రాసింగ్ ఎందరో మృత్యు వాత పడ్డారు.మరెందరో కాళ్ళు చేతులు పొగుట్టుకున్నారు.ప్రజలు, పత్రికలు ఘోష పెట్టాయి.గత కొన్నేళ్లుగా ఇది అంతా చెవిటి వాడి ముందు శంఖు ఊదినట్టే అయింది.ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే తాతయ్య చొరవతో ఈ క్రాసింగ్ మూసివేశారు.ఈ గొప్ప చర్య భవిష్యత్తులో జరగబోయే అనేక రోడ్డు ప్రమాదాలను, ప్రాణనష్టాలను అరికట్టే ప్రయత్నంగా నిలిచిందని స్థానికులు అంటున్నారు.మానవత్వం చాటుకున్న శ్రీరాం తాతయ్యకు క్షీరాభిషేకం చెయ్యాలని జగ్గయ్యపేట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గౌరవరం గ్రామం వద్ద కూడా హైవేపై అక్రమ క్రాసింగ్ దగ్గర అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఫుడ్ ప్లాజా దగ్గర అక్రమ క్రాసింగ్‌ను తాత్కాలికంగా మూసివేసి, రెండు రోజుల్లో శాశ్వతంగా సిమెంటుతో మూయనున్నట్లుగా తాతయ్య తెలిపారు. గౌరవరంలో కూడా స్టీల్ రాడ్‌లతో సిమెంట్ దిమ్మల గోడ నిర్మాణం చేయబోతున్నట్లు ప్రకటించారు.అలాగే దాదాపు 3 వారాల క్రితం తక్కెళ్లపాడు దగ్గర రోడ్డు ప్రమాదానికి కారణమవుతున్న చోటుని హైవే అధికారులతో చెప్పి ప్రమాదాలను అరికట్టే ప్రయత్నం చేస్తున్నట్లుగా కూడా ఎమ్మెల్యే తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా ప్రథమ చికిత్స కేంద్రాలు...?

**పామిడి నవంబర్ 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలో కొంతమంది ఆర్ఎంపీలు అరకరా వైద్యం నేర్చుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారే ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే కర్నూలు జిల్లా నుండి అనంతపురం జిల్లాకి వచ్చినటువంటి కొంతమంది ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స కేంద్రాలను నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తూ కేవలం డబ్బు సంపాదించగా బదులుగా పెట్టుకొని ఏ మాత్రం అనుభవం లేకుండా వారు మాకు యూనియన్ ఉంది యూనియన్ అధ్యక్షుడు మా అండ ఉన్నాడని ఆరోపణలు చేస్తూ వారు ప్రజల



ప్రాణాలతో చెలగాటలాటమే గాక వారి జీవితాలు మూడు పువ్వులు ఆరు కాయల్లా విరిజించుకుని ఎద్దులపల్లి గ్రామంలో ఒక ఆర్ఎంపి గత పది సంవత్సరాల నుంచి అక్కడే మకాం వేసి ఎవరైనా నిబంధన విరుద్ధంగా వైద్యం చేస్తున్నారంటే అధికార పార్టీ నాయకులతో కొంతమంది భయ భ్రాంతులకు చేసి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై పల అనుమానాలకు తావిస్తోంది ఇలాంటి వారిపై డిఎంహెచ్ఓ చర్యలు తీసుకోకుండా ఉండటమే గాక వారికి వత్తాసు పలుకుతున్నారని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గతంలో ఆ ఆర్.ఎం.పి చాలామంది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఎవరైనా ఏమైనా మాట్లాడితే మాది కర్నూలు జిల్లా మీకు ఎవరితో చెప్పాలన్న మీకు ఏం కావాలన్నా నా దగ్గరకు రండి లేకపోతే మీ అంత చూస్తాం అనే విధంగా గతంలో కూడా ఆర్.ఎం.పి వైద్య చికెన్ వికటించి చాలామంది అనారోగ్యాల బారిన పడుతున్నారు త్వరలో కూడా ఆ రోగి ఆ ఆర్ఎంపీతో ఎంత నష్టపోయాడు వచ్చే శీర్షికలో కూడా అతని పేరు కూడా ముద్రించమని రోగి సూర్య వెలుగు దినపత్రికి తెలియజేశారు వీరితోపాటు పట్టణంలో కూడా ఏమాత్రం అనుభవం లేకున్నా నర్సులతో సూదులు వేస్తూ కేవలం సంపాదన ధ్యేయంగా పెట్టుకున్నారు ఆర్ఎంపీలకు ఏమాత్రం సూదులు వేయకూడదని అధికారులు చెప్పిన ఆ డాక్టర్ మాత్రం గాలికి వదిలేస్తున్నారు ఇలాంటి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## అసెంబ్లీలో చర్చలకు సిద్ధంగా లేని వైసిపి...!

**ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత ధోరణిని అవలంబించిన గత ప్రభుత్వం...!**

**జీవో 117 గురించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ప్రశ్నించిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ...!**

**ఉదయగిరి నవంబర్ 15 సూర్య న్యూస్** ఏపీ బడ్జెట్ సమావేశాలలో భాగంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహించి, కక్షపూరిత ధోరణిలో వ్యవహరించినదని, విద్య వ్యవస్థలో అనేక మార్పులు చేసి, జీవో 117 ను తీసుకుని వచ్చి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని,నాడు నేడు కార్యక్రమంలో అంతులేని అక్రమాలు చేసినదని, దీనిపై తగిన చర్యలు తీసుకొనవలసి నదిగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని అభ్యర్థించారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ విషయంపై స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వంపై వ్యతిరేక గలమును వినిపించి, వారి హక్కుల కోసం పోరాడి, ప్రభుత్వ మార్పునకు నాంది పలికినది. ఉపాధ్యాయులేనని, వారికి ఈ ప్రభుత్వం సముచిత స్థానమును కల్పిస్తుందని, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి జీవో 117 కు ప్రత్యామ్నాయం తీసుకొస్తామని తెలిపారు.



## అర్హత గల పేదలకు ఐదు లక్షలతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి

**సిపిఐ మండల కార్యదర్శి తిప్పేస్వామి**

**గుమ్మగట్ట నవంబర్ 15 సూర్య న్యూస్:** అర్హత కలిగి ఇంటి స్థలాలతోపాటు ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని గుమ్మఘట్ట మండలం సిపిఐ మండల కార్యదర్శి తిప్పే స్వామి డిమాండ్ చేశారు.గుమ్మగట్ట మండలం తాసిల్దార్ కు ఇంటి స్థలాలు కేటాయించి వెంటనే పిల్లనిర్మాణలకు సహకరించాలని కోరారు. పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, గుమ్మగట్ట పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల చొప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.తాళ్లకేరా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలతో అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు.గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదు.గతం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయులు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా అన్నారు.కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలుఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖ చూపలేదన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు.ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని పేదలు చెప్తున్నా వైసీపీ ప్రభుత్వంమొండిగా ముందుకు వెళ్ళిందన్నారు.వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు పట్టాలు నిరుపయోగకంగా మారాయన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల హామీని విస్మరించారన్నారు.పేదల ఇళ్ళ నిర్మాణానికి సిమెంటు ఇసుక ఇనుము కంకర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలి ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో గ్రామాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలి మార్పు చేసి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల రెండు సెంట్లు చొప్పున ఇళ్లస్థలా కేటాయించాలి ఆయా కాలనీలలో రోడ్లు విద్యుత్తు త్రాగునీరు డ్రైనేజీ పాలగల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నాయకులు రాధమ్మ, దేవరాజు, భద్రి, బుట్టలింగ, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు



## అపోలోలో గుండె వ్యాధికి అరుదైన చికిత్స

**కాకినాడ బ్యూరో నవంబర్ 15 సూర్య న్యూస్** కాకినాడ అపోలో ఆసుపత్రి వైద్యులు నూతన వైద్య విధానానికి శ్రీకారం చుట్టారు. ఉభయ గోదావరి జిల్లాల్లో తొలిసారిగా టావి విధానంలో చికిత్స చేసి విజయవంత మయ్యారు. ఈ టావి చికిత్స విధానం పై తెలియజేసేందుకు శుక్రవారం స్థానికంగా విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వివరించారు.పిఠాపురం మండలం కందరాడ గ్రామానికి చెందిన 74 ఏళ్ల సేనాపతి రాఘవులుకి కొన్నేళ్ల క్రితం చికిత్స నిర్వహించారు. వారం రోజుల క్రితం అతనికి నడుస్తుంటే ఆయాసం రావడంతో వారి కుటుంబ సభ్యులకు చెప్పగా ఆసుపత్రికి చికిత్స కోసం చేర్చారు. అతనికి ఈనెల 11వ తేదీన పరీక్షలు నిర్వహించగా గుండె వాల్వుకు వెళ్లే నరానికి రక్తం సరఫరా లేదని వైద్యులు గ్రహించారు. ఉభయ గోదావరి జిల్లాలో టావి అనే నూతన విధానం ద్వారా గొట్టంతో గుండెకు వాల్వు పంపించే వైద్యాన్ని రాఘవులుకి నిర్వహించారు. కుట్టు కోత లేకుండా శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు వైద్యులు చెప్పారు. రెండు రోజుల్లోనే రోగి రాఘవులు కోలుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స చేయించుకున్న రాఘవులు మాట్లాడుతూ తనకు ఎంతో కష్టతరమైన వైద్యాన్ని సులభతరంగా అందించి తనకు అపోలో వైద్యులు ప్రాణం పోసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండె సంబంధిత వైద్యులు వెంకటేశ్వరరావు, జి సార్జిత్ కిషన్, నాగేశ్వరరావు, ఎఓ ఐవి రమణ, మార్కెటింగ్ హెడ్ ఎన్ అంజిబాబు, అపోలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలికల ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ వితరణ

**ప్రొద్దుటూరు నవంబర్ 15 సూర్య న్యూస్** స్థానిక ఎద్దుల వెంకట సుబ్బమ్మ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ గవర్నర్ రొటేరియన్ సాధు గోపాలకృష్ణ తన సొంత ఖర్చులతో మైక్ సెట్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ హెడ్మాస్టర్ నాగార్జున రెడ్డి, పి టి మాస్టర్ జయలక్ష్మి, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ భారతి, సాదు సరస్వతి ,ఉషారాణి ,మని సయన, కళ్యాణి, పొన్నాల లక్ష్మీ ,వాణి, సునంద, లక్ష్మీ ప్రసన్న సరస్వతి రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




# శైవక్షేత్ర ఆలయాల్లో కార్తీక పౌర్ణమి శోభ

**శివాలయాలకు పోటెత్తిన భక్తులు...దీపోత్సవాలు, అభిషేకాలతో భక్తులు సందడి**

**మణుగూరు నవంబర్ 15 సూర్య న్యూస్:**

కార్తీక మాసంలో ప్రతిరోజు పర్వదినమే.ఈ మాసం నెలరోజులు చేసే పూజలు అన్నిటికంటే కార్తీక పౌర్ణమి నాటి పూజకు ఫలితం అధికమంటారు. అగ్నితత్వ మాసమైన కార్తీకంలో వచ్చే పౌర్ణమికి చంద్రుని విశేషంగా ఆరాధించాలని మన పూర్వీకులు చెబుతారు. చంద్రుని కొలవడంతో మానసిక చైతన్యం కుటుంబ శ్రేయస్సు భార్యాభర్తల మధ్య సఖ్యత సంతాన సౌభాగ్యం కలిగి ప్రశాంతత ఏర్పడుతుంది. అటువంటి కార్తీక పౌర్ణమి రోజు శివాలయాలు భక్తులతో సందడితో కళకళలాడుతోంది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే నోములు వ్రతాలు ఆచరించారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల నుండే స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంకు భక్తులరాక మొదలైంది. నోములు నోచుకున్న భక్తులు 365 ఒత్తులు వెలిగించి, దీపారాధన, పుట్టలో పాలు పోసేందుకు పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు. సంవత్సరం కాలమంతా నిత్య దీపారాధన చేయలేని వారు ఆలయ ప్రాంగణం చుట్టూ దీపాలు వెలిగించి 365 ఒత్తులతో భక్తులు దీపారాధనలు చేశారు.మణుగూరు మండల తహశీల్దార్ రాఘవరెడ్డి దంపతులు ఉదయం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఉన్న పుట్టలో పంచామృతాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నీలాసుందరి సతిసమేత నీలకంఠేశ్వర స్వామికి ఆలయ పూజారి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.కేదారేశ్వర ఉమామహేశ్వర వ్రతాలతో అధ్మాతిగా పరిమళాలతో వికసించే కార్తీక మాసం. ఈ మాస విశిష్టత రోజైన కార్తీకమాసాన్ని ప్రజలు సంతోషంగా జరుపుకుంటారు. ఈరోజును త్రిపుర పౌర్ణమి పూర్ణిమ అని కూడా పిలుస్తారు. మణుగూరు మండలంలో శైవక్షేత్రాలల్లో కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ నిలకంఠేశ్వర దేవాలయం, శ్రీ ఉమలింగేశ్వర స్వామి ఆలయం, బైద్యనాధ లింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ కోదండ రామాలయం భక్తులతో కిటకిటలాడాయి. శైవక్షేత్రాలకు భక్తులతో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. శివాలయాలకు, రామలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునే పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు ఆలయాల్లో బారులు తీరారు. శివనామస్మరణతో దేవాలయాలు మార్మోగాయి. ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో వివిధ ఆకారల్లో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.





## గ్రంథాలయాల ఆవశ్యకత తెలుసుకోవాలి

**కర్నూలు నవంబర్ 15 సూర్య న్యూస్ :** 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజు కృష్ణానగర్ లోని కేశవరెడ్డి విద్యా సంస్థ లో ప్రిన్సిపాల్ మురళి చేతుల మీదుగా పుస్తక ప్రదర్శన జరిగినట్లు గ్రంథాలయ అధికారి సంధ్యారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ఆవశ్యకత గురించి దాని ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించినట్లు అధికారి సంధ్యారాణి తెలిపారు.




## లోకాయుక్త,హెచ్ఆర్సీ కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగించాలి

**రాష్ట్రస్థాయి కార్యాలయాలు కర్నూలులో ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమైన చర్యగా ప్రకటించాలని కోర్టును కోరిన మద్దిపాటి శైలజపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**కర్నూలు యంపీ బస్తిపాటి నాగరాజుకు వినతిపత్రం అందచేసిన ఆర్వీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్**


**కర్నూలు నవంబర్ 15 సూర్య న్యూస్ :** రాష్ట్ర మానవహక్కుల కమిషన్ కార్యాలయం, లోకాయుక్త కార్యాలయాలను కర్నూలులోనే కొనసాగించాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్, రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మదాసికురువ సుంకన్న కర్నూలు యంపీ బస్తిపాటి నాగరాజుకు ఆయన కార్యాలయంలో గురువారం సాయంత్రం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజుతో మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన సమయం నుండి రాయలసీమ హక్కులకొరకై అనేక పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వంలో కర్నూలులో రాష్ట్ర మానవహక్కుల కమిషన్ కార్యాలయం, లోకాయుక్త కార్యాలయాలను ఏర్పాటు చేసారని అయితే ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కార్యాలయాలైన వాటిని అమరావతికి తరలించడాని ప్రయత్నాలు చేస్తుందని వాటిని కర్నూలులోనే కొనసాగించాలేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియచేయాలని కోరారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాష్ట్ర విభజన తర్వాత కర్నూలులో రాష్ట్ర రాజధాని ఏర్పాటు చేయాల్సివున్న ప్రభూత్వాలు ఒంటెద్దుపోకడతో అమరావతి, వైజాగ్ అంటూ రాయలసీమ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించాయని పూర్తిగా వెనుకబడిన రాయలసీమ హక్కులను నెరవేర్చాల్సిన భాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉన్నదని అయితే అందుకు భిన్నంగా కర్నూలులో ఏర్పాటైన రాష్ట్రస్థాయి కార్యాలయాలు లోకాయుక్త,మానవహక్కుల కమిషన్ కార్యాలయాలను అమరావతికి తరలించకుండా చూడాలని రాయలసీమ రవికుమార్ కర్నూలు యంపీ బస్తిపాటి నాగరాజును కోరారు.అలాగే రాష్ట్రస్థాయి కార్యాలయాలైన మానవహక్కుల కమిషన్, లోకాయుక్త కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమైన చర్యగా ప్రకటించాలని కోర్టులను కోరి రాయలసీమ ప్రాంతాన్ని,హక్కులను అవమానపరచిన డాక్టర్ మద్దిపాటి శైలజపై చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మదాసికురువ ప్రకాష్,కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## దాహార్తిని తీర్చడంలో... ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం..!


**రాయదుర్గం నవంబర్ 15 సూర్య న్యూస్** తాగునీరు సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.శుక్రవారం రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో గత వారం రోజులుగా తాగునీటి సరఫరా చేసే ప్రధాన ట్యాంకుకు నీరు చేరకపోవడంతో గ్రామంలో దాహార్తిని తీర్చుకునేందుకు పలు ఇబ్బందులు ఎదురుగా వచ్చిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో ఆరాధ్య దైవంగా పూజింపబడుతున్న ఆంజనేయ స్వామి రథోత్సవం సందర్భంగా గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొంది. వాటర్ ట్యాంకు నీటిని సరఫరా చేయనున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్, ప్రజలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతు చేయాలని విద్యుత్ శాఖ ఏఈ బాలచంద్ర కు వివరించిన నిర్లక్ష్యపు ధోరణి అవలంబిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గ్రామ సర్పంచ్ చొరవతో వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి అరాకొరగా గ్రామాల్లో దాహార్తిని తీర్చే చర్యలు చేపట్టారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదిగిన ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు పనులు లేదా మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి గ్రామానికి తాగునీటి సరఫరా చేయాల్సిన బాధ్యత ఉందని కోరారు.





## గంగాధర్ కు సేవా ట్రస్ట్... జాతీయ అవార్డు ప్రధానం

**రాయదుర్గం నవంబర్ 15 సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో గత కొన్నేళ్లుగా మానవసేవే మాధవ సేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన శుక్రవారం రాయదుర్గం పట్టణం రైల్వే స్టేషన్ ఏరియాకి చెందిన గంగాధర్కు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు పొందాడు సోమలరాజు ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం మరియుచిల్డ్రన్స్ డే సందర్భంగా అవార్డును అందించారు. సామాజిక కార్యకర్త గంగాధర్ ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజానికి నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న సేవకులకు నవంబర్ 14 వ తేది అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోనే పిసిఆర్ ఫంక్షన్ హల్ లో నిర్వహించిన అవార్డుల ప్రదానం చేయబడింది.కార్యక్రమంలో చెందిన సేవా భారత్ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




# విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి

**సూపర్ సిక్స్ వెంటనే అమలు చేయాలి: సిపిఎం**

**దేవనకొండ నవంబర్ 15 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రజలు అనేక ఆశలతో గత ప్రభుత్వ తప్పిదల వలన కూటమి ప్రభుత్వానికి పట్టం కడితే రాష్ట్ర ప్రజలపై ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సిద్ధంగా ఉందని విద్యుత్ చార్జీల పెంపుదల ప్రతిపాదన ను వెంటనే విరమించుకోవాలని, సూపర్ సిక్స్ పథకాల వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆ పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు ప్రజల పట్ల ప్రభుత్వ విధానాలపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు యూసుఫ్ బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి వీరశేఖర్ అశోక్, సూరీ లు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తుందని, ప్రజలకు మేలు చేయకుండా భారాలు వేసే పని పెట్టుకున్నదని, విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని కొత్త స్మార్ట్ మీటర్ల పెట్టే విధానాన్ని మానుకోవాలని, నిత్యవసర సరుకుల ధరలు అదుపు చేయాలని, రైతు భరోసా ద్వారా రైతులకు 20వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులు భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరు పేరుతో నవంబర్ 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లాలో ప్రజాపోరు నిర్వహించిం దినీ పేర్కొన్నారు.రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో జాప్యం చేస్తుందని వారు విమర్శించారు. అమరావతికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా గ్రాంటూ పేరుతో మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం సరైన ప్రణాళిక తో నిధులు కేటాయింపు జరగలేదాని వేదావతికి నిధులు కేటాయించకపోవడం ఆ ప్రాజెక్టు పట్ల ప్రభుత్వం విధానం తెలియజేస్తుందని పేర్కొన్నారు, ఉచిత ఇసుక ,తల్లికి వందనం ఫీజు రీయింబర్స్మెంట్ రైతు భరోసా వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌలుట్ల, బండ్లయ్య, రాముడు, మహేష్, బజారి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.






### ఎంపీపీ జొన్నకుటి పోసిరాజును ఖండిస్తున్న

# వైఎస్ఆర్సీపీ నాయకులు

**తాళ్ళపూడి నవంబర్ 15 సూర్య న్యూస్ :** విజయవాడ లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సమక్షం లో వైఎస్ఆర్సీపీ పార్టీ తాళ్లపూడి మండల ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు టీడీపీ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పెద్దేవం ఎంపీటీసీ గా గెలిపించి గ్రామ కమిటీ తరుపున మా గ్రామానికి ఎంపీపీ పదవిని ఇవ్వాలి అని అడిగితే మాజీ హోం శాఖ మంత్రి వర్యులు డా తానేటి వనిత ఎంపీపీ ఇవ్వడం జరిగింది అలాగే ఎంపీపీ పదవిని మండల ఎంపీటీసీలు అందరూ కలిసి ఏకగ్రీవం చేయడం జరిగింది. అలాగే వైఎస్ఆర్సీపీ పార్టీ కి రాజీనామా చెయ్యకుండా టీడీపీ కండువా కప్పుకోవడం పై మా గ్రామ ప్రజలు,నాయకులు, కార్యకర్తలు తరుపున తీవ్రంగా ఖండిస్తున్న అలాగే మా గ్రామానికి ఎంపీపీ ఇవ్వడానికి సహకరించిన మండల ఎంపీటీసీలకు తెలియచేస్తున్న అలాగే ఎంపీపీ పార్టీ మారడం వలన ఎంపీటీసీలు అందరూ కలిసి ఏ నిర్ణయం తీసుకున్న మా గ్రామ తరుపున మద్దతు తెలియచేస్తాం అని అలాగే కొవ్వూరు నియోజవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు మరియు జిల్లా అధ్యక్షులు చెల్లెబోయిన వేణుగోపాలకృష్ణ,వైఎస్ఆర్సీపీ పార్టీ పార్లమెంటు ఇంచార్జి గూడూరి శ్రీనివాస్ ,తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్టు అలాగే ఇలాంటి వ్యక్తులకు భవిష్యత్తులో రాజకీయ జీవితం ఉండదు అని వైఎస్ఆర్సీపీ తూర్పు గోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, మరియు గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు తెలియ చేసారు.

### భారత స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ పరిపాలనను వ్యతిరేకించిన గిరిజన స్వాతంత్ర సమరయోధుడు

# సీక్ భగవాన్ బిర్సా ముండా

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబర్ 15 సూర్య న్యూస్** భారత స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ పరిపాలనను వ్యతిరేకించిన గిరిజన స్వాతంత్ర సమరయోధుడు శ్రీ భగవాన్ బిర్సా



ముండా అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో శ్రీ భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ భగవాన్ బిర్సా ముండా గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ భగవాన్ బిర్సా ముండా 1875 నవంబర్ 15న రాంచీ కి చెందిన ఉలిహట్ గ్రామంలో జన్మించారన్నారు. బీహార్, జార?ండ్ ఆటవిక ప్రాంతాల్లో ముండా జాతి వారిని సమీకరించి, బ్రిటిషర్లు విధించిన పన్ను మాఫీ కోసం పోరాటం చేసిన యోధుడు బిర్సా ముండా అని కలెక్టర్ కొనియాడారు..యుక్త వయసులోనే సామాజిక కార్యక్రమాల వైపు, దేశ స్వాతంత్రం కొరకు బిర్సా ముండా ఉద్యమించారన్నారు. వేలాది మందిని ప్రభావితం చేసి ఉద్యమాలు నడిపారన్నారు. అలాంటి నాయకులు, సంఘసంస్కర్తలు, దేశం కోసం ప్రాణాలర్పించిన జాతీయ నాయకులను నేటి యువత స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గిరిజన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడంలో భాగంగా బిర్సా ముండా జయంతిని అధికారికంగా జన జాతీయ గౌరవ దివస్ గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూమిని ఆక్రమించిన

# పోస్టల్ ఉద్యోగి..!

**జిల్లా కలెక్టర్ కుఫిర్యాదు**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబరు15 సూర్య న్యూస్** జగ్గయ్యపేట మండలం తొర్రగుంటపాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 02 లోని ప్రభుత్వ భూమిని అక్రమంగా అక్రమించిన తిరుమలగిరి గ్రామానికి చెందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి పివి వసంతరావు పై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు అదే గ్రామ నివాసి జి విజయరాజు పిర్యాదు చేశారు.విజయ రాజు తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని తుర్రగుంటపాలెం గ్రామంలో సర్వేనెంబర్ రెండులోని భూమి య. 0.57 సెంట్లు ప్రభుత్వ భూమిగా ఉన్నది.ఈ భూమి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్నందున దాదాపు కోటి రూపాయల విలువ కలిగి ఉంది.ప్రభుత్వ భూమిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న పోతురాజు వీర వసంతరావు రెవిన్యూ శాఖ అధికారులకు తప్పుడు ధృవపత్రాలను సమర్పించి ఆక్రమించి మోసానికి పాల్పడ్డారని తెలిపారు.ఈ భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని ప్రభుత్వాన్ని మోసగించిన వసంతరావు పై చర్యలు తీసుకోవాలని విజయరాజు కోరుతున్నారు.

### రాయలసీమ లో న్యాయరాజధాని

# కొనసాగించాలి

**శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని ఇవ్వాలి**

**హైకోర్టు న్యాయ కార్యాలయాలు లా యూనివర్సిటీ కర్నూలు నుండి తరలించద్దు**

**రాయలసీమ కు 400టీఎంసీల నికరజలాలు కేటాయించాలి**

**వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**అనంతపురం నవంబర్ 15 సూర్య న్యూస్ :** పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద భారత్ ప్రజారైతు సంక్షేమసంగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా




హాజరయిన వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ కు శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం న్యాయ రాజధాని ఏర్పాటు చేసి హైకోర్టు నేషనల్ లా యూనివర్సిటీ ని వెయ్యికోట్లతో ప్రారంభించి పనులు మొదలుపెట్టి లోకాయుక్త మానవహక్కుల ఎపిఈఆర్సీ వక్ఫ్ ట్రిబ్యునల్ సిబిఐ ప్రధాన కార్యాలయాలు కర్నూల్ కి కేటాయించి రాయలసీమ కి న్యాయం చేస్తే ఇప్పుడు వచ్చిన కొత్త ప్రభుత్వం తిరిగి అమరావతి లో పెట్టె ప్రయత్నాలు చెయ్యడం రాయలసీమ కు తీరని అన్యాయం చేసినవారవుతారు. కనుక తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమ లో ఏకపక్షంగా విజయం సాధించింది అయినా రాయలసీమ కు అన్యాయం చెయ్యడం దారుణం అన్నారు. విభజన చట్టం ప్రకారం అనంతపురం జిల్లాకు కేటాయించిన ఎయిమ్స్ ఆసుపత్రిని మంగళగిరిలో నెలకొల్పి అనంతపురం జిల్లాకి ద్రోహం చేసారన్నారు.ఇప్పటికైనా దేశంలోనే అత్యల్ప వర్షపాతం లో రెండవస్థానం అనంతపురం జిల్లా కొనసాగుతుందన్నారు. కనుక వెంటనే రాయలసీమ కు న్యాయం చేయాల్సిందిగా పలువురు వక్తలు అన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ ప్రజారైతు సంక్షేమసంగం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మల్లారెడ్డి ,గోపాల్ ,శ్రీనివాసులు, శివారెడ్డి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ భగవాన్ బిర్సా ముండా చరిత్రను నేటి యువత

# ఆదర్శంగా తీసుకోవాలి :జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

**కర్నూలు నవంబర్ 15 సూర్య న్యూస్** శ్రీ భగవాన్ బిర్సా ముండా చరిత్ర ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య కార్యక్రమానికి హాజరైన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో శ్రీ భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నిర్వహించిన జన్ జాతీయ గౌరవ దివస్ లో భగవాన్ బిర్సా ముండా మరియు ఆలూరి సీతారామరాజు, గామ్ గంటందొర, కుడుముల పెద్ద బయన్న, హనుమంతప్ప, బోనంగి పండు పడాల్,గాం మల్లు దొర, గిరిజన నాయకులకు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం ఘనంగా పుష్పాంజలి ఘటించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస ప్రభుత్వ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ప్రముఖ గిరిజన నాయకుడు శ్రీ భగవాన్ బిర్సా ముండా అని వారి చరిత్ర ను నేటి విద్యార్థినీ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధులందరిని సత్కరించడానికి మరియు స్వాతంత్ర్య పోరాటం, సాంస్కృతిక వారసత్వం మరియు పునఃస్మరించుకోవడంకై శ్రీ భగవాన్ బిర్సా ముండా గారి జయంతి సందర్భంగా 15 నవంబర్ 2024 నుండి 26 నవంబర్ 2024 వరకు జనజాతీయ గౌరవ దివస్ ను నిర్వహించాలని భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్ణయించిందన్నారు, వారి సూచనల ప్రకారం స్వాతంత్ర్య సమరయోధులైన శ్రీ భగవాన్ బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాంగంటం దొర, బోనంగీ పండు పడాల్, గాంమల్లు దొర, హనుమంతప్ప, కుడుముల పెద్ద బయన్న వారి చిత్ర పటాలకు పూలమాలలతో సత్కరించడం జరిగిందన్నారు. బిర్సా ముండా చిన్నతనం నుండి కూడా చదువు మీద ఆసక్తి చూపించేవాడు. 25 సంవత్సరాలలోనే ఆయన గిరిజనులకు భగవానుడిగా అయ్యారు. గిరిజనులకే కాకుండా అందరికీ ఉద్యమ స్ఫూర్తి






గా అందరూ కలిసి పనిచేస్తే సాధించలేనిది ఏమీ లేదంటూ ముండా లందరిని కూడా ఒక తాటి మీదికి తీసుకొని వచ్చారు. బ్రిటిష్ సామ్రాజ్యం నికి వ్యతిరేకంగా పోరాడారు. జైలు శిక్షణ కూడా అనుభవించారు, గిరిజన నాయకుడిగా ఆయనకు ఆయననే ఎదిగారు ఇది ఎలా సాధ్యమైంది అంటే చదువు ద్వారా పాశ్చాత్య దేశాలు ఎందుకలా అభివృద్ధి చెందుతున్నాయి మనం ఎందుకు వెనుకబడ్డం అన్న విషయాన్ని అర్థం చేసుకున్నాడు. ముండాలందరిని ఏకతాటి పైకి తీసుకుని వచ్చి స్వాతంత్రం కొరకు ఉద్యమాలు నడిపారు. దాదాపు రెండు సంవత్సరాలు జైలు శిక్ష కూడా అనుభవించారు. తన 25 సంవత్సరాల తరువాత తుది శ్వాస విడిచారు. భారత ప్రభుత్వం 2021 లో ఆయన జన్మదినోత్సవాన్ని జన్ జాతీయ గౌరవ జన్మదినోత్సవంగా నవంబర్ 15వ తారీఖున జరుపుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ అన్నారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులను అభివృద్ధి దిశగా తీసుకురావాలని వారికి మౌలిక వసతులు కల్పించాలని రోడ్లు, పాఠశాలలు, ఏర్పాటు చేయడం వారికి జీవనోపాదులను కల్పించడం చేయాలనే ఉద్దేశంతో 02-10-2024 న జార?ండ్ లోని హాజైబాగ్ లో గౌరవనీయులు ప్రధానమంత్రి భారత ప్రభుత్వం ధర్తీ అబా జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ (%ణూజీజఖూ%) ప్రారంభించడం గిరిజనులు అధికంగా ఉన్న గ్రామాలలో మరియు స్ఫూర్తిదాయక జిల్లాలో గిరిజన కుటుంబాలకు సంతృప్తి కవరేజీని దత్తత తీసుకోవడం ద్వారా గిరిజన సంఘాల సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడం ఈ మిషన్ లక్ష్యం అన్నారు. గిరిజనులకు సంబంధించిన సంబంధిత శాఖల ద్వారా అందించే సంక్షేమ పథకాలు గిరిజనులకు అందేలా చూడవలసిన బాధ్యత ఆయా శాఖలపై ఉందని జాయింట్ కలెక్టర్ అన్నారు. ధర్తి అబా జనజాతీయ గ్రామ ఉత్ర్కాష్ అభియాన్ (DAJGUA) కార్యక్రమంలో భాగంగా రూ 6900 కోట్ల విలువైన పథకాల ప్రారంభ కార్యక్రమం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీహార్ రాష్ట్రంలోని జముయి జిల్లాలో ప్రారంభించారు. జిల్లాలోని గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు స్వాతంత్ర్య సమరయోధులైన శ్రీ భగవాన్ బిర్సా ముండా గురించి మరియు వారు చేసిన పోరాటాలను గురించి కొనియాడారు.ఈ కార్యక్రమానికి జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి రంగ లక్ష్మి గిరిజన నాయకులు, ఇతర అధికారులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడలో జరిగే ధర్నా ను విజయవంతం చేయండి-SFI

**రాయదుర్గం నవంబర్ 15 సూర్య న్యూస్** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం నవంబర్ 18 వ తేదీ విజయవాడలో జరిగే మహా ధర్నా కార్యక్రమం విజయవంతం చేయండి అంటూ బంగి శివ పేర్కొన్నారు.శుక్రవారం రాయదుర్గం



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్లు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, బీఫార్మసీ,సి ఫార్మసీ వంటి ఉన్నతమైన విద్యలో మూడు విడుదల వరకు వసతి దీవెన విద్యా దీవెన 3480 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నా వాటి సాధన కోసం విద్యార్థుల పక్షాన గళం వినిపించడం కోసం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా విజయవాడ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలో నిర్వహించుటకు కోసం సర్కులర్ జారీ చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ఫీజులు కట్టడం కోసం కళాశాల దగ్గరికి వెళ్తే గతంలో మూడు విడతలు వసతి దీవెన విద్యాధీవన పెండింగ్లో ఉన్నా మొత్తం బకాయిలు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు కట్టించుకుంటా మిమ్మల్ని పరీక్ష కు అనుమతిస్తామని చెబుతూ విద్యార్థులు మానసికంగా నైతికంగా ఒత్తిడి గురి అవుతున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ కోసం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడడం లేదు అదేవిధంగా ఎన్నికల సందర్భంగా యువగలం పాదయాత్రలో నారా లోకేష్ నేను అధికారంలోకి వస్తే పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకునేటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం పునప్రారం ఇస్తానని చెప్పి అధికారంలోకొచ్చి 150 రోజులు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీ గురించి మాట్లాడడం లేదు అదేవిధంగా పేద మద్ద తరగతి విద్యార్థులు సంక్షేమానికి దూరంగా ఉంటూ సంక్షేమ హాస్టల్స్ లో విద్యను అభ్యసిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హారిక మేఘన హారిక రజిని కావ్య వలి గౌతమ్ అరవింద్ జీవన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### మావుళ్ళమ్మ ఆలయంలో ద్వారపాలక దేవిల

# విగ్రహాల ప్రతిష్ఠ మరియు టేకుపల్లకి బహుకరణ

**తాళ్ళపూడి నవంబర్ 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ప్రక్కిలంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో ప్రతిపౌర్ణమికి గ్రామ ఆడపడుచులు అంతాకలసి జలాభిషేకం దూపదీప నైవేద్యాలు





సమర్పించడం ఆనవా యితీ గా జరుగుతుంది కార్తీక పౌర్ణమి సందర్భంగా పిల్లలు మహిళలు యువకులు అంతా కలసి పెద్దయెత్తున బాణసంచా కాల్చు కుంటూ ఉరేగింపుగా వచ్చి జలాభిషేకం నిర్వహించారు.దాతలు కూన పెద్దిరాజు దంపతులు, తమ్మినేనిచంద్రరావు దంపతులు తమ్మినేనిఈశ్వరరావు దంపతులు కలిసి అమ్మవారి ఆలయంలోసుమారు 20,000 రూపాయల విలువగల ధ్వారపాలక దేవి విగ్రహాలను బహుకరించారు అమ్మవారికి టేకు పల్లకి మరియు ఉయ్యాలను పట్నాలసతీష్ దంపతులు బహుకరించారు ఆలయకమిటీ వారు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు అందరికీ ఆ మహాతల్లి చల్లగాచూస్తూ వారికి వారి కుటుంబాలకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రాసాదించాలి అని కోరుకుంటున్నామని తెలియచేసారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**బనగానపల్లె నవంబరు 15 సూర్య న్యూస్** ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు మచిలీపట్నం జిల్లాలో నిర్వహించే ఏస్.జి.ఫ్. రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టుకు బనగానపల్లెలోని





నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ కోడూరు హరినాథ్ రెడ్డి తెలిపారు. తమ విద్యా సంస్థలు చదువుతో పాటు క్రీడలు సాంస్కృతిక సేవా కార్యక్రమాలు మొదలగు వాటిలో మెరుగుపడేందుకు తగిన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఎంపికకు విశేషంగా కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజును ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోడూరు కమల్ తేజా రెడ్డి, డైరెక్టర్ కోడూరు రవితేజా రెడ్డి వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సురక్షిత మంచి నీటిని ప్రజలకు అందించండి

**వైసీపీ నియోజక సమన్వయకర్త తన్నీరు**

**జగ్గయ్యపేట నవంబర్15 సూర్యన్యూస్** సురక్షిత మంచి నీటిని జగ్గయ్యపేట పట్టణానికి అందించేందుకు మున్సిపల్ పరిపాలనా విభాగం చొరవ తీసుకోవాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు..మంచినీటిని సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్ పంప్ హౌస్ ను శుక్రవారం వైఎస్ఆర్సిపి నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించే ఈ పంప్ హౌస్ వద్ద పరిస్థితి దారుణంగా అస్తవ్యస్తంగా తయారైంది ఇటీవల వచ్చిన వరదల కారణంగా పంప్ హౌస్ లో బురద పేరుకుపోయి ఉంది. మోటార్లు కాలిపోవడం మరియు క్లోరినేషన్ గ్యాస్ ట్యాంక్ కూడా డామేజ్ అవ్వటం గురువారం రోజున జనరేటర్ షార్ట్ సర్క్యూట్ అయి కాలిపోయింది. అదేవిధంగా పంప్ హౌస్ నుండి ప్రతిరోజు వాటర్ పైప్ లైన్ లీకేజ్ అయి పక్కనే ఉన్న పొలాల్లోకి వేలాది లీటర్లు నీరు వెళ్లి త్రాగునీరు వృధా అవుతుంది.అంతేకాకుండా పాత వాల్వుని తొలగించి నూతనంగా కొత్త వాల్వుని 60హెచ్పీ మోటార్ కి అదే విధంగా 40 హెచ్పి మోటర్ కి అనుసంధానం చేయవలసిన అవసరం ఉంది. కృష్ణా జలాలు ముత్యాల నుంచి పంపింగ్ జరిగే పైప్ లైన్ సైజు జగ్గయ్యపేట పంప్ హౌస్ దగ్గర ఉన్నటువంటి వాల్ సైజు వేరుగా ఉండటం తద్వారా వాటర్ పంపిణీ సక్రమంగా జరగడం లేదు. పంప్



హౌస్ లో స్టాండ్ బై మోటార్స్ గా ఎప్పుడూ అందుబాటులో లేకుండా ఉండటం ఏదైనా మోటార్ రిపేర్ వస్తే రోజుల తరబడి జగ్గయ్యపేటకి నీరు అందించలేక పోవడం జరుగుతుంది.పంప్ హౌస్ లో శుభ్రత నియమాలు కూడా పాటించడం లేదు ఎయిర్ వాల్ దగ్గర లీకేజీలో చెత్తాచెదారం పేరుకుపోయిఉన్నవి దీని వలన వాటర్ కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని తన్నీరు అన్నారు. వైఎస్ఆర్సిపి హయాంలో కృష్ణా జలాలు ను పూర్తిస్థాయిలో అందించడం జరిగిందని ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత వరదలు వచ్చిన తర్వాత పూర్తిగా కృష్ణ జలాలు అందించలేకపోవడం మళ్లీ తిరిగి పాలేరు నదిలోని వాటర్ ను జగ్గయ్యపేటకు అందించటం పాలేరు నదిలో ఇతరత్రా కలుషితపు నీరు కూడా కలిసి అవకాశం ఉంది కాబట్టి వీలైనంత త్వరగా శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య ,జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వెంటనే స్పందించి ఈ విషయమై సురక్షితమైన మంచినీరుని జగ్గయ్యపేట ప్రజలకు అందించే విధంగా చూడాలని లేనియెడల కొద్ది రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పోరాటం చేయవలసి వస్తుందని నాగేశ్వరరావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చౌడవరపు జగదీష్,మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, పఠాన్ ఫిరోజ్ ఖాన్, నంబూరి రవి, లాహోరి బద్దు నాయక్ ,సూరిబాబు,పింగళి నరసింహారెడ్డి, పెంటర్ యేసుపాదం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం లో 87 ఫిర్యాదులు స్వీకరణ

**పాడేరు నవంబరు 15 సూర్య న్యూస్:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేధికకు 87 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ సంయుక్తంగా అర్జీదారుల నుండి 87 వినతులను స్వకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు.



**కొన్ని ఫిర్యాదులు :-** జి మాడుగుల మండలం గాడుతూరు పంచాయితీ పచ్చనపల్లి గ్రామానికి చెందిన అరకు దానియేలు తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కింద ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రాలను సమర్పించారు. కొయ్యూరు మండలం భూధరాళ్ళ పంచాయతీ చీడిపల్లి గ్రామస్తులు తమ గ్రామం లో 65 పట్టదారులు ఉన్నారని కావున వాళ్ళ కి డి %-% పట్టా వెబ్లాండ్ ఆన్లైన్ నమోదు కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు. ముంచింగిపుట్టు మండల కరఖపుట్ పంచాయతీ రాకాసిరాయి గ్రామానికి చెందిన కిల్లో రాముల్లమ్మ తమ గ్రామం లో అశ వర్కర్ పోస్ట్ ఖాళీ ఉన్నందున ఆమెకు ఉపాధి కోరుతూ వినతి పత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం బాలారం పంచాయతీ కొత్తబాలారం గ్రామానికి చెందిన కలేపు సుబ్బారావు అతను వికలాంగుడు అయినందున తమకు ట్రై - సైకిల్ మంజూరు కొరుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, సెరీ కల్చర్ ఎడి అప్పారావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు జి.డేవిడ్ రాజు, కె. వేణు గోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, జిల్లా విద్యాశాఖ అధికారి పీ.బ్రహ్మాజీ, ఎల్ డి ఎం మాతు నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి ఉప సంచాలకులు ఎల్. రజని, ఐసి డి ఎస్ పి.డి. సూర్య లక్ష్మి, ఏ పి ఓ పి టి జి వెంకటేశ్వర రావు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన
# గిరిజన నాయకుడు బిర్సా ముండ

**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు నవంబర్ 15సూర్య న్యూస్:** బ్రిటిష్ వలస పాలనను వ్యతిరేకిస్తూ గిరిజనులకు నాయకత్వం వహించి గిరిజనుల తరుపున పోరాడిన మహా నేత భగవాన్ బిర్సా ముండ గిరిజనులకు ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ ఎఎస్ దినేష్ కు మార్ కొనియాడారు. శుక్రవారం బిర్సా ముండ 150వ జన్మదినోత్సవం పురస్కరించుకుని ఐటిడిఎ ప్రాంగణంలో ఉన్న బిర్సా ముండ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన హక్కులు, అటవీ హక్కులపై గిరిజనులను చైతన్య పరిచారని తెలిపారు. ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 22 ఏళ్ల వయసు లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా. ఎం.జె అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాష, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎన్. సూర్యలక్ష్మి, ఐటిడిఎ ఎపిఓ వెంకటేశ్వర రావు, ఎఓ హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉపసంచాలకులు కుమారి రజని, తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

**ఏ వ్యాధి అయినా సరే నిర్లక్ష్యం చేయకూడదు**

**సచివాలయ ఏఎన్ఎం సువర్ణమ్మ, ఎం.ఎల్.హెచ్.పి రెడ్డి శేఖర్**


**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 15 సూర్య న్యూస్** వర్షాకాలం సిజినల్ వ్యాధులు వ్యాప్తి చెందే నేపథ్యంలో ఎటువంటి అనారోగ్యానికి గురైనా వెంటనే డాక్టర్ల దగ్గరకు వెళ్లి పరీక్షించుకోవాలని సచివాలయ ఏఎన్ఎం సువర్ణమ్మ, ఎం.ఎల్.హెచ్.పి రెడ్డి శేఖర్ ప్రజలకు, మహిళలకు సూచించారు. శుక్రవారం జిల్లా డి.ఎం.హెచ్.ఓ మరియు ప్రభుత్వ డాక్టర్ అఫ్రోజ్ జహన్ ఆదేశాల మేరకు నేమకల్లు గ్రామంలో సచివాలయ ఏఎన్ఎం సువర్ణమ్మ, రెడ్డి శేఖర్ మరియు ఆశ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి క్యాన్సర్, బిపి, షుగర్ తదితర వ్యాధుల కు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ముఖ్యంగా మహిళలు ఆరోగ్యంపై అశ్రద్ధ చేయకూడదు అన్నారు. మనం నివాసమున్న ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకొని ఇంటిలోనూ పాత్రలు శుభ్రతగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆశ కార్యకర్తలు రాధమ్మ, వీరమ్మ, కవిత పాల్గొన్నారు.



# ప్రత్యేక గ్రామ సభల ద్వారా గ్రామాభివృద్ధి

**జిల్లా కలెక్టర్ మరియు ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు నవంబర్ 15సూర్య న్యూస్:** భగవాన్ బిర్సా ముండ 150వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జన జాతీయ గౌరవ దివస్ క్రింద శుక్రవారం పాడేరు మండలం కిండ0గి గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది నవంబర్ 15న జన జాతీయ గౌరవ దివస్ నిర్వహించాలని గుర్తు చేసారు. అందులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలలో ఆయా గ్రామాలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన వనరులు గుర్తించి అభివృద్ధి చేయడానికి ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఆయా గ్రామాల ప్రజలకు పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, 2005 కు ముందునుంచి స్వాధీనంలో ఉన్న భూమికి అటవీ హక్కుల చట్టం కింద హక్కులు కల్పించడం జరుగుతుందని వివరించారు. యువతకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో స్వచ్ఛత మరియు డ్రగ్స్ ఫ్రీ ఇండియా పై ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా బిర్సా ముండ జయంతిని పురస్కరించుకుని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి లవరాజు, డివిజినల్ పంచాయతి అధికారి పి.ఎస్ కుమార్, పిరమాల్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా...
# బిజెపి రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కో కన్వీనర్ యానాపు ఏసు

**రెండు దశాబ్దాలకు పైగా బిజెపి కార్యకర్తగా సేవకు గుర్తింపు**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబరు 14సూర్య న్యూస్:** రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా బిజెపి రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కో కన్వీనర్ యానాపు ఏసు నియమితులయ్యారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 15మంది డైరెక్టర్లను నియమించగా జనసేనకుఒకటి, బిజెపికి ఒకటి చొప్పున కేటాయించగా, బిజెపి తరపున ఏసు కు అవకాశం దక్కింది. ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త అయిన ఏసు బీజేపీలో చేరి, గడిచిన రెండు దశాబ్దాలకు పైగా సుశిక్షుతుడైన కార్యకర్తగా పార్టీ ఏ కార్యక్రమం తలపెట్టినా చేస్తూ వస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీ కార్యక్రమాలు చేయడం తప్ప ఏనాడూ పదవుల గురించి ఆలోచించలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం నడుస్తున్న నేపథ్యంలో దామాషా ప్రకారం పదవుల నియామకం చేస్తున్నారు. అందులో భాగంగా ఏసుని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించింది. తనకు ఈ పదవి రావడం పట్ల యానాపు ఏసు హర్షం వ్యక్తంచేస్తూ, ఇందుకు కారకులైన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, బిజెపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్ జీ, బిజెపి జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు , అలాగే కూటమి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పేదరికంలో ఉన్న నాయీ బ్రాహ్మణులకు చేయూతనిచ్చే విధంగా పనిచేస్తానని ఆయన చెప్పారు.








# మానసిక వ్యాధిగ్రస్తులకు అండగా మనోబంధు

**- జిల్లా సమన్వయకర్త కర్లపాటి**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 15 సూర్య న్యూస్** మరొక నూతన కార్యక్రమానికి తమ ట్రస్ట్ శ్రీకారం చుట్టినట్లు కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ మనోబంధు ఫౌండేషన్ సహకారంతో మతిస్థి మితం కోల్పోయి వీధులలో సంచరిస్తున్న వారిని గుర్తించి వారిని మానసిక వైద్యశాలలో చేర్పించి వైద్యం అనంతరం తిరిగి వారిని వారి కుటుంబాలకు చేరువ చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. మనోబంధు వ్యవస్థాపకులు భూపతి రాజు రామకృష్ణ రాజు చేపట్టిన ఈ సామాజిక కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో తాను మనోబంధు కార్యక్రమాలను జిల్లా కోఆర్డినేటర్ గా సమన్వయ పరుస్తున్నట్లు పేర్కొన్నారు. మనో బందు ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య, పోలీస్, వివిధ శాఖలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. జగ్గయ్యపేట పరిసర ప్రాంతాలలో మానసిక వ్యాధితో బాధపడుతూ మతిస్థిమితం కోల్పోయిన వారి సమాచారాన్ని తమ ట్రస్ట్ కి తెలియచేయాలని ఆయన కోరారు.



## పులివెందుల ప్రజలకు జగన్
# సమాధానం చెప్పాలి


**:ప్రత్తిపాటి పుల్లారావు**

**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 15సూర్య న్యూస్** అసెంబ్లీ కి రాని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన ప్రవర్తనపై మరోసారి ఆలోచన చేసుకోవాలి అని చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా లేకపోతే సభకు రానని అనడం కరెక్ట్ కాదు, నువ్వు అసెంబ్లీకి రాకపోవడం వల్ల మాకేమీ నష్టం లేదు నష్టం మీ నియోజకవర్గ ప్రజలకే అని అన్నారు. రాష్ట్రమంతా నిన్ను అసహ్యించుకున్నా, పులివెందుల ప్రజలు నిన్ను గెలిపించారు. వారికి నువ్వు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నీకు ముఖం చెల్లక నువ్వు రావడం లేదు. నువ్వు రాకపోగా, మీ పార్టీ ఎమ్మెల్యేలను కూడా వెళ్లవద్దని చెప్పడం నీ పెత్తందారీ మనస్తత్వాన్ని, నీ మానసిక స్థితిని తెలియచేస్తోందని దుయ్యబెట్టారు. ఇప్పటికే అసెంబ్లీ సగం రోజులు నడిచింది. మిగిలిన ఐదారు రోజులైనా, నువ్వు, మీ ఎమ్మెల్యేలు సభకు రండి. నువ్వు రాకపోతే నీ ఎమ్మెల్యేలనైనా పంపు వారి నియోజకవర్గ సమస్యలపై, వారికి ఓటేసిన ప్రజల కోసం వాళ్ళు సభలో మాట్లాడుకుంటారు అని తెలిపారు. ఎందుకు వాళ్ళ హక్కులు కూడా హరిస్తావు? ఇప్పటికైనా కాస్త విజ్ఞతతో ఆలోచించు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.



## క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా చిలువూరు సతీష్ రాజు

**ఆత్రేయపురం నవంబర్15 సూర్య న్యూస్:** క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా రావులపాలెం గ్రామానికి చెందిన చిలువూరి సతీష్ రాజు నియమితుల య్యారు. ఈయన తెలుగుదేశం పార్టీ గెలుపుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఎంతగానో కృషి చేశారు. ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు యువత అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ పదవికి ఎంపిక చేసిన ఎమ్మెల్యే బండారు చంద్రరావుకి కృతజ్ఞతలు సతీష్ రాజు తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్ కు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.



## కాఫీ మార్కెటింగ్ కు ముందుకు వచ్చిన
# టాటా సంస్థ

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు నవంబర్ 15సూర్య న్యూస్:** జిల్లాలోని అరకు కాఫీ ప్రాధాన్యతను పురస్కరించుకుని ప్రముఖ వాణిజ్య సంస్థ అయిన టాటా సంస్థ మార్కెటింగ్ చేయడానికి ముందుకు రావడం హర్షనీయమని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఎలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో టాటా సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంస్థకు కావలసినంత మేర కాఫీ గింజలు అందించడం జరుగుతుం దని, సంస్థ ఆశించిన స్థాయిలో గ్రేడింగ్ చేయిస్తామని తెలిపారు. అదేవిధంగా ఆర్గానిక్, ఇనార్గానిక్ వేరు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం సరైన మార్కెటింగ్ లేక గిరిజన రైతులు దళారులను నమ్మి మోషపోతున్నందున నూతన మార్కెటింగ్ విధానాలను అన్వేషిస్తున్నామని ఇటువంటి సమయంలో టాటా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. సంస్థ ప్రతినిధులు కాఫీ లోగో గురించి ఆరా తీయగా కలెక్టర్ స్పందిస్తూ లోగో రూపొందించి కాపీ రైట్స్ తీసుకుంటామని హామీ ఇచ్చారు. టాటా గ్రూప్ ఎక్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అండ్ బిజినెస్ హెడ్ అమిత్ పంత్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా పాడేరు ఏజన్సీ ప్రాంతంలో పర్యటించి ఇక్కడ పండుతున్న కాఫీ నాణ్యతలను పరిశీలించామని కాఫీ పంట బాగుండడమే కాకుండా ఆర్గానిక్ విధానంలో పండిస్తున్నారని తెలిపారు. ఐటిడిఎ, జిసిసి తరుపున కాఫీ కొనుగోలు, బ్రాండింగ్ కు సిద్ధంగా ఉన్నామని, రైతులకు అవసరమైన శిక్షణలు అందించి కాఫీ పంటకు అదనపు విలువలు జోడించే విధంగా ఐటిడిఎ, జిసిసి, కాఫీ బోర్డు, రైతులకు అన్నివిధాల సహకరిస్తామని వివరించారు. అరకు కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న విషయాన్ని గుర్తించామని తెలిపారు. భీసుపురం, సుంకర మెట్ట కాఫీ తోటలను పరిశీలించి సంతృప్తి పోదామని వెల్లడించారు. ఈ సమావేశంలో టాటా గ్రూప్ మార్కెటింగ్ లీడ్ మేనేజర్ వెంకటేష్ బాబు, ఐటిడిఎ ఎపిఓ (పిటిజి) ఎం. వెంకటేశ్వర రావు, కాఫీ బోర్డ్ సీనియర్ లైజన్ అధికారి రమేష్, కాఫీ ఎడి అశోక్, జిసిసి పాడేరు, చింతపల్లి డి ఎం లు సింహాచలం, దేవరాజు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు ఎస్బిఎన్ నంద్, రమేష్ కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు.








## పార్టీకి మీరు అండగా ఉంటే మీకు పార్టీ అండగ ఉంటుంది:శివ రామా రెడ్డి

**పెదపూడి నవంబర్ 15సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు తెలుగుదేశం గ్రామ అధ్యక్షుడు తమలంపూడి శివరామారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామరెడ్డి మాట్లడుతూ తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి సభ్యుణ్ణి తమ కుటుంబ సభ్యుడిగా పరిగణలోకి తీసుకుంటామని వారి తదంతరం వారి కుటుంబానికి భరోసాగా కూడా తెలుగుదేశం పార్టీ అండగా నిలబడాలనే లక్ష్యంతో ఇన్సూరెన్స్ పాలసీని పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తీసుకురావడం జరిగిందని తెలుగుదేశం పార్టీకి మీరు అండగా ఉంటే మీకు పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు గ్రంథాలయాలు విజ్ఞానపు గనులు

**గోపాలపురం నవంబర్ 15 సూర్య న్యూస్:** గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞాన గనులు, అని, గ్రంథాలయ అధికారి వెజ్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, గ్రంథాలయ ఆవరణలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు శార్వాణి స్కూలు బీసీ హాస్టల్ వెల్ఫేర్ స్కూల్ బాపూజీ కాన్వెంట్ గౌతమి జూనియర్ కాలేజీ నుంచి విద్యార్థులు చదరంగంలో ఎత్తుకు పై ఎత్తు వేసి తమ గెలుపు కోసం పోటీలలో 30 మంది విద్యార్థులు. సీనియర్స్ ఫస్ట్ ప్రైజ్ ఎస్ డి ఎస్ గణేష్ ఇంటర్ సెకండియర్ శ్రీ గౌతమి కాలేజ్ సెకండ్ ప్రైజ్ డి సందీప్ కుమార్ ఈ గౌతమి కాలేజీ ఇంటర్ సెకండియర్ థర్డ్ ప్రైజ్ వై లీలా భవాని నైన్త్ క్లాస్ బీసీ వెల్ఫేర్ హాస్టల్జూనియర్స్ ఫస్ట్ ప్రైజ్ ఆర్ సాత్విక్ శార్వాణి స్కూల్ సెకండ్ ప్రైజ్ రెహనా ఎస్.కె బీసీ వెల్ఫేర్ హాస్టల్ జీవంశీకృష్ణ శార్వాణి స్కూలు థర్డ్ ప్రైస్ జి అక్షయ్ సిక్స్త్ క్లాస్ బాపూజీ స్కూలు ఈ కార్యక్రమం ఒక న్యాయం నిర్ణయిస్తుగా టి . శాంతారామ్ పి ఇంద్రాణి ఆర్ వినీత న్యాయ నిర్నేతలగా పాల్గొన్నారు.



సూర్య
శనివారం 16 నవంబర్, 2024

# ప్రణాళికా దస్త్రాలే గ్రామీణభివృద్ధికి అస్త్రాలు

**-సీఈఓ రవికుమార్ నాయుడు**

**మండల అభివృద్ధికి కృషి చేద్దాం -ఎంపీడీఓ గిడ్డయ్య**

**ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టల్ పై అవగాహనలు**


**చిన్నగొట్టిగల్లు నవంబర్ 15 సూర్య న్యూస్:** ప్రణాళికలను సిద్ధంచేసే దస్త్రాలే గ్రామ పంచాయతీల అభివృద్ధికి అస్త్రాలని సీఈఓ రవికుమార్ నాయుడు అన్నారు. శుక్రవారం




ఎంపీడీవో గిడ్డయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల పై అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఏ విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలో వివరించారు. అలా సిద్ధం చేసిన ప్రణాళికలను ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టల్ లో ఏ విధంగా పొందుపరచాలో అనే విషయాలు తెలియజేశారు.పంచాయతీలకు సంబందించిన అధికారులు తయారు చేసే ప్రణాళికలతోనే, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే 15వ ఆర్థిక ప్రణాళిక సంఘ నిధులు మంజూరవుతాయన్నారు. ప్రణాళికలను సిద్ధం చేయడంలో అవగాహన కలిగి ఉంటేనే అభివృద్ధికి నిధులు సమకూర్చడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సోమశేఖర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ సతీష్ కుమార్,మదన్ మోహన్ రాజు, ఎం సి ఓ గిరి, రిసోర్స్ పర్సన్లు డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి, వికాస్ విటల్ శ్రీహరి విజయ్ సర్పంచులు ఎంపీటీసీలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**పామిడి నవంబర్ 15 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఈవో కృష్ణయ్య ప్రధాన అర్చకుడు





రామేశ్వర స్వామి భక్తాదుల ఆధ్వర్యంలో మూలవిరాట్ కి ప్రత్యేక పూజలు చేసే ప్రత్యేక అలంకరణలు చేశారు అనంతరం ఆలయంలో లక్ష దీపారాధన కార్యక్రమం పెద్ద ఎత్తున మహిళలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని లక్ష దీపారాధన కార్యక్రమం చేపట్టారు.అనంతరం ప్రధాన అర్చకుడు రామేశ్వర స్వామి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ఇక్కడ ఉన్నటువంటి దేవాలయంలో ఉన్న మహిమ పక్క రాష్ట్రాలకు కూడా తెలిసి పెద్ద ఎత్తున పక్కాదులు కార్తీక పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు వస్తూ ఉండటంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలకు కూడా కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఎందుకంటే మహిమగలశ్రీ భోగేశ్వర ఆలయంలో ప్రత్యేక మహిమ దేవుడు గనుక హిందూ ముస్లిం తేడా లేకుండా స్వామివారిని కొలుచుకుంటారు ఎవరైనా వారి కుటుంబాలలో ఏవైనా సమస్యలు ఉంటే ఐదు సోమవారాలు స్వామివారిని దర్శించుకుంటే వారి కుటుంబాలు ఎప్పుడు చల్లగా ఉంటాయని భక్తాదులు ప్రధాన అర్చకుడు చాలా సందర్భాలు తెలియజేశారని ప్రధానార్చకుడు తెలియజేశారు.

# అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించండి

**ప్రొద్దుటూరు నవంబర్ 15 సూర్య న్యూస్** స్థానిక కొత్తపల్లె పంచాయతీలోని ప్రమీలా రంగారెడ్డి నగర్ వెంచర్లోని ప్లాట్లు యజమానులకు స్థలం చూపించాలని చెమికల




శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడుతూ 1996లో శీలం జయరామిరెడ్డి 43 ఎకరాల స్థలంలో ఫ్లాట్లు వేసి 1400 మందికి విక్రయించారన్నారు. అయితే వెంచర్లో 8 ఎకరాలను భూయజమానులు స్వాధీనం చేసుకున్నారని దీనితో 400 మంది ఫ్లాట్లకు స్థలం లేదన్నారు. గత రెండు సంవత్సరాలుగా తమ ఫ్లాట్లకు స్థలం చూపాలని వెంచర్ యజమానిని కోరుతున్నా నిర్లక్షం ప్రదర్శిస్తున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, మాజీ ఎమ్మెల్యే. ప్రస్తుత ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యను వివరించామన్నారు. అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఫ్లాట్ల యజమానులు హుసేన్ భాష, భూజితారెడ్డి, మస్తాన్రెడ్డి, ప్రసాద్, చిన్నదస్తగిరిరెడ్డి పాల్గొన్నారు.

### భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా

# బిర్సా ముండా ఒక మైలురాయి

**జాయింట్ కలెక్టర్**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 15 సూర్య న్యూస్:-** భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో బిర్సా ముండా ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు.బిర్సా ముండా జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక






కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అతని చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, డిఆర్ఓ టి సీతారామమూర్తి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జార?ండ్ లోని కుంతీ జిల్లా, ఉలిహాతు గ్రామంలో 1875 వ సంవత్సరం నవంబర్ 15 తేదీన జన్మించారన్నారు. ఆహా బట్టు గ్రామంలో తన మామ ఇంట్లో ఉంటూ చదువుకున్నాడని, 1894 అక్టోబర్ 1న బిర్సా ముండా, ముండాలందరినీ సమీకరించి, బ్రిటిష్ వారి నుండి పన్ను మాఫియాకోసం ఒక ఉద్యమాన్ని ప్రారంభించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో టి. సీతారామమూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.ఎన్.జ్యోతి జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో

# శివ కేశవుల కార్తీక పౌర్ణమి వేడుకలు

**గుంతకల్లు నవంబర్ 15 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి మహోత్సవం పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతుల చేతులు మీదుగా కన్నుల పండుగగా అర్చకులు నందకిషోర్ స్వామి రాకేశ్ స్వామి చెన్నకేశవ స్వామి వారి చేతుల మీదుగా విశిష్ట విశేష పూజలు నిర్వహించిలోక కళ్యాణ్ అర్థం శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం మహోత్సవం మరియు కార్తీక పౌర్ణమి జ్వాల దీపోత్సవం శివ మాల దీక్ష స్వాములు ఆంజనేయ స్వామి మాల, అయ్యప్ప మాల భవాని మాల, గోవింద మాల దీక్ష స్వాములు భక్తులను అందరిని ఆహ్వానించి దేవస్థానంలో మహా వైభవంగా కన్నుల పండుగగా జరిగినది. నందకిషోర్ స్వామి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూమనము ఉన్న అన్ని మాసాలలో కెల్లా కార్తీకమాసానికి ప్రత్యేకత ఉన్నది శివకేశవులకి బేదము లేదు 4 నెలల యోగ నిద్ర అనంతరం ఈ మాసంలోని ఏకాదశి రోజు మహావిష్ణువు మేల్కొంటాడు అందుకని దీన్ని మదన ద్వాదశందు అంటే కార్తీక పౌర్ణమి కార్తీకపౌర్ణమి రోజున మనంగ మనించుకున్నట్లయితే త్రిపురాసుల సంహరించిన టువంటి సమయం కాబట్టి మరణమే లేనటువంటి






వాళ్ళందరినీ కూడా సంహరించిన టువంటి వాడు ఈశ్వరుడు త్రిపురాంతకం చేసినవాడు అంతే కాకుండా ఈ యొక్క కార్తీకమాసంలో మనం గొప్పగా నోములు నోచుకుంటాం కానీ ఈ కార్తీకమాసం అంతా వ్రతములకి చాలా ప్రసిద్ధి సత్యనారాయణ స్వామి వ్రతాల ఆచరిస్తారు అలాగే త్రిలోచన గౌరీ వ్రతం ఆచరిస్తాం అలాగే నాగుల చవితి వ్రతాన్ని ఆచరించే వాళ్ళు ఉన్నారు ఒక విశిష్టత మనము ఉన్న అన్ని మాసాలలో కెల్లా కూడా కార్తీకమాసానికి ప్రత్యేకమైనటువంటిది. ఈ దీపప్రజ్వలన వల్ల మన జీవితం కూడా ఆనందదాయకంగా ఉండాలి. వెలుగు చిమ్ముతూ మన జీవితం సుఖసంతోషాలతో ఉండాలని భావన ముఖ్యంగా దీపప్రజ్వలన చేయడం వల్ల దీప కాంతి ఉన్నప్పుడు దేవతలు అందరూ ఇష్టపడతారట పితృదేవతలు కానీ ముక్కోటి దేవతలు కానీ ముఖ్యంగా లక్ష్మీ ప్రీతి పదము కాబట్టి దీప కాంతి ఎక్కడ దాకా విస్తరిస్తుందో ఆ ప్రదేశం అంతా కూడాను పవిత్రమవుతుంది అందుకనే దేవాలయాల్లో ప్రతి చోటా నిత్య దీపారాధన చేస్తారు.ఇంత పెద్ద ఎత్తున పూజ కార్యాన్ని నిర్వహించి ఆదిదేవుని మహాలయం నిర్మించి వేల కోట్ల మంది భక్తులు స్వామి అమ్మవారి ఆశీస్సులు పొందేలా చేసిన ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్తలైన పుణ్య దంపతులు వీరికి స్వామి అమ్మవార్లు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ డిసెంబర్ 16 తేదీ ధనుర్మాసం ప్రత్యేక పూజలు ప్రారంభం జనవరి10 తేదీ ముక్కోటి వైకుంఠ ఏకాదశి దేవస్థానం నందు మహా అద్భుతంగా జరుగును.ఈ కార్యక్రమంలో కసాపురం దేవస్థానం ఈవో వాణి,తలారి రామ్ చరణ్, తేజ సౌమ్య, పెద్దిరెడ్డి సరస్వతి దంపతులు హనుమాన్ సేవ సమితి వెంకటేశ్వర స్వామి సేవా కమిటీ ఆలయ ట్రస్ట్ కమిటీ అన్న ప్రసాద వితరణ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

### వక్కృత్వ, వ్యాసరచన, బాలికలు పోటీల్లో

# ప్రథమ ద్వితీయ స్థానం

**గోపాలపురం నవంబర్ 15 సూర్య న్యూస్:** కొవ్వూరు పాడు శ్రీ అల్లూరి బాపినీడు జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు వ్యాస రచన , వక్కృత్వ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు



సాధించిన విద్యార్థులను, జిల్లా కలెక్టర్ ప్రశాంతి అభినందించారు. ఈనెల 13వ కొవ్వూరు మున్సిపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా వకృత్వ, వ్యాచురసన పోటీలలో బాలికలు, మండలంలోని కొవ్వూరుపాడు శ్రీ అల్లూరి బాపినీడు జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి చదువుతున్న బాలికలు మండెల్లి ప్రగతి, బాల్యవివాహాలు అనే అంశంపై వ్యాస రచనలో డివిజనల్ స్థాయిలో ప్రథమ స్థానం, కనుమూరి .లీలా సంతోషి, బాలిక విద్య అనే అంశంపై వక్కృత్వ పోటీల్లో డివిజనల్ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినందుకు, రాజమండ్రి ఆనం కళా కేంద్రం నందు విద్యార్థులకు మెమెంటోలు సర్టిఫికెట్లు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు డి శేషా రత్నం, ను అభినందించారు.

# ఘనంగా దుర్గారావు పుట్టినరోజు వేడుకలు



**దేవరపల్లి నవంబర్15 సూర్య న్యూస్** మండల పరిషత్తు ఉపాధ్యక్షులు కివికి దుర్గారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు వైసిపి నాయకులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం కేక్ కట్ చేసి వైసీపీ నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఏర్పాటు చేసిన భోజనం వసతులు కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాణ్ణిమని జనార్ధన్ కూచిపూడి, సతీష్ డొనేలి జానకిరామ్, దుగ్గిన గంగాధర్, దుగ్గిన ప్రసాద్ తోట బాలాజీ, జడ్పిటిసి పొట్టి స్వర్ణలతతీగల, శ్రీనివాస్, కడిమి రాజు, దేవరపల్లి సర్పంచ్ వీర కుమారి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

### పండుగ పూట బాణాసంచాల

# అధిక ధరల మోత...!

**అనుమతులు లేకుండా బాణా సంచాల విక్రయం...!**

**దొరికిన కాటికి దోచుకున్న అక్రమ బాణాసంచాల విక్రయదారులు...!**

**ఎంఆర్పి కన్నా మూడు రేట్లు అధికంగా టపాసుల విక్రయాలు...!**

**హొళగుంద నవంబర్ 15 సూర్య న్యూస్:** గౌరమ్మ పండగ సందర్భంగా గ్రామాల్లో యువత, పిల్లలు పేల్చే బాణసంచాల ధరల మోత మోగుతోంది. హొళగుందలో బాణసంచా అమ్మకాల వ్యాపారులు, అధికారులకు మామూలు ఇచ్చి ముందస్తు జాగ్రత్తలు లేకుండా అమ్మకాలు నిర్వహించారు. బాణసంచాల ధరలు ఎంఆర్పి కంటే మూడు రెట్లు అధికంగా అమ్మి భారీగా దోపిడీకి పాల్పడ్డారు. గౌరమ్మ పండగ సందర్భంగా రెండు రోజుల్లోనే రూ. లక్షల్లో వ్యాపారం జరగడంతో వారు అనుమతులు లేని స్టాళ్లను ఏర్పాటు చేసుకొని భారీగా సంపాదించారు. వ్యాపారులు బాణ సంచా అమ్మకాలు బహిరంగ ప్రదేశంలో అమ్మకాలు నిర్వహించడంతో ప్రమాదం జరిగినా అందుబాటులో నీరు నిల్వ ఉండేలా చూసుకోవాలి. ఆర్డిఒ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ మాత్రం ఈ నిబంధనలను బేఖాతరు చేస్తూ







అమ్మకాలు నిర్వహించారు. ఇరుకు అంగట్లో వ్యాపారాలు నిర్వహించడం వల్ల ప్రమాదం జరిగితే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. స్థానిక అధికారులు ఇలాంటి వాటిని అరికట్టాల్సి ఉండగా చోద్యం చూడడం విమర్శలకు తావిస్తోంది. ఇలాంటి సంఘటనలు పునారావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా అధికారులకు మామూలు ఇచ్చామంటూ తాము అమ్మిందే రేటు అంటూ వినియోగదారుల నుండి ఇలాంటి వాటిని అధికారులు అరికట్టి వినియోగదారులకు పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో ప్రజలకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వీటిని అరికడతారా లేదా వేచి చూడాలి మరి...!

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా గ్రామసభల నిర్వహణ

**ధర్తీ ఆబ - జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకంపై గ్రామసభ...గ్రామ సభలో పలు సమస్యల వినతి పత్రాల స్వీకరణ**

**హొళగుంద నవంబర్ 15 సూర్య న్యూస్:** గ్రామ అభివృద్ధే లక్ష్యంగా గ్రామసభల నిర్వహణ చేపడుతున్నట్లు ఎంపీడీవో విజయ లలిత అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్వాతంత్ర సమరయోధుడు, గిరిజనుల ముద్దుబిడ్డ భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సాధికారత కోసం, గిరిజనుల సమాజాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ధర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకంపై పంచాయతీ కార్యాలయం ఆవరణం నందు సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర సమరయోధుడు బిర్సాముండా జయంతి సందర్భంగా ధర్తి ఆబ అనే పథకం ద్వారా గిరిజనుల సంక్షేమానికి తెరలేపిందని అన్నారు. ఈ పథకంలో భాగంగా ఎన్నుకున్న గ్రామాలలో గిరిజన సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించడం, మౌలిక సదుపాయాలు కల్పించడం, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి తదితర అంశాలలో పురోగతి సాధించడమే ఈ పథకం ముఖ్య లక్ష్యమని అన్నారు. ఎంపీడీవో విజయ లలిత మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఎరుకుల సంఘం







నాయకులు మాట్లాడుతూ ఎరుకల కులస్తులు జీవనోపాధికి ఈత బర్రెలపై ఆధారపడి ఉండేవారని, ఈ మధ్యకాలంలో ఈత బర్రెలు దొరకక జీవనోపాధిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ కులస్తులకు ప్రభుత్వ భూమిని రెండు ఎకరాలు కేటాయిస్తే ఆ భూమిలో ఈత బర్రెలు సాగు చేసుకుని జీవనోపాధి కల్పించుకుంటామని అన్నారు. అదేవిధంగా ఆయా కాలనీలోని పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వచ్చిన అర్జీలు అన్నింటిని పరిశీలించి త్వరగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎంపీడీవో విజయ లలిత అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శిభరాణి మాట్లాడుతూ పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలను పెంచాలని, మండల కేంద్రంలో అదనంగా 5 అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు అన్ని విధాలుగా నాణ్యమైన విద్యను అందించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లయ్య, సర్పంచ్ తనయుడు పంపాపతి,ఎరుకల సంఘం నాయకులు మాజీ సర్పంచ్ గాదిలింగ, ఉపాధ్యాయుడు వై హనుమంతు,నాగేష్, కృష్ణ, తిప్పే స్వామి, సిద్ధప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## గ్రామీణ పల్లె ప్రాంతాల అభివృద్ధికి అధికారులు
# అంకితభావంతో పని చేయాలి

: ఎంపీడీవో శ్రీనివాసరావు

**గోపాలపురం నవంబర్15 సూర్య న్యూస్ :** గ్రామీణ పల్లె ప్రాంతాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాలలో కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి గ్రామపంచాయతీ లభివృద్ధి పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలోనూ పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిసరాలు పరిశుభ్రత కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ఎంపీడీవో సూచించారు.




## బ్లాక్మెయిల్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

దళిత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలిపోతుల సుదర్శన్

**ప్రొద్దుటూరు నవంబర్ 15 సూర్య న్యూస్** ఉద్యోగులను బ్లాక్మెయిల్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలిపోతుల సుదర్శన్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ మానవహక్కుల సంఘం నాయకునిగా చెప్పుకుంటూ కరుణాకర్ యాదవ్ చాపాడు పోలిస్ స్టేషన్లో స్టేషన్ రైటర్ బాలయ్యపై ఉన్నతాధికారులకు తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. ఒక కేసు విషయంలో రైటర్ వాగ్వివాదం చేసి ఆయన నంబరుకు ఫోన్ పే ద్వారా డబ్బులు వేసి తప్పుడు ఆరోపణలు చేయదడం దారుణమన్నారు. దళిత అధికారి పై తప్పుడు ఆరోపణలు చేసిన ఆయనపై ఎస్సీఎస్టీ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లో ఏపీ మాలమహానాడు రాయలసీమ అధ్యక్షుడు భాస్కర్, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్, దళితసైన్యం సంయుక్త కార్యదర్శి ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.



## పుస్తక ప్రదర్శను మాదక ద్రవ్యాల పై అవగాహన

**విడవలూరు నవంబర్ 15 సూర్య న్యూస్** పుస్తక ప్రదర్శన మాదక ద్రవ్యాల పై విద్యార్థినీ విద్యార్థులకు విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు వెంకయ్య అవగాహన కల్పించారు. కొడవలూరు గ్రంథాలయ నందు జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల యొక్క ప్రాముఖ్యత మరియు మాధక ద్రవ్యాల పై అవగాహన కల్పిస్తూ పిల్లలకు క్రమశిక్షణతో మెలగాలని మాదక దృవ్యాల జోలికి వెళ్ళకుండా తమ జీవితాలను కాపాడుకోవాలని తద్వారా భావిభారత పౌరులుగా సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని దీనికి తల్లిదండ్రులు కూడా పిల్లలు యొక్క నడవడికను గమనించాలని చెప్పారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఎలాంటి మాదక ద్రవ్యాలను తీసుకోమని విద్యార్థిని విద్యార్థులతో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్ రాజేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇంటింటా తెలుగుదేశం పార్టీ....
# సభ్యత్వాలు నమోదు

**పెదపూడి నవంబర్ 15 సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అనపర్తి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు జుత్తిక సూర్యకుమారి ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు ఘనంగా నిర్వహించారు సూర్యకుమారి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వలు స్వయంగా చేయించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ గ్రామం తిరిగి సభ్యత్వాలు నమోదు చేయడం వల్ల ప్రజలను దగ్గరగా కలుసుకొని వారి సమస్యలు కూడా తెలుసుకోవడం జరుగుతుందని అదేవిధంగా ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాలు తీసుకోవడం ఎంతో ఆనందం కలిగించిందని ఆమె అన్నారు. కీలక సభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సూరెన్స్ పాలసీ కూడా అందించడం జరుగుతుందని ఆమె అన్నారు తెలుగుదేశం పార్టీ అంటే సామాన్యుల పార్టీ అని సామాన్యులకు భరోసా కల్పించే పార్టీ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## అలవాల గ్రామంలో CPWS స్కీం ప్రారంభం

**గోనెగండ్ల నవంబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలోని అలవాల గ్రామంలో %జూబో% స్కీం టీడీపీ మండల కన్వీనర్ నజీర్, సర్పంచ్ బాషా, %=బోూాజు%, శ్రీనివాస్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు చేతులు మీద ప్రారంభించారు. %మీూూ% డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అదేశాలతో 9 గ్రామాల ప్రజలు తాగు నీటి సరఫరా కోసం స్కీం ప్రారంభించారు. అనంతరం కన్వీనర్ నజీర్ , గ్రామ సర్పంచ్ డాక్టర్ బాషా మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో త్రాగునీరు సమస్య పరిష్కారమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు డ్రైవర్ నూర్ అహ్మద్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివదర్శనానంద సరస్వతీ మాతాజీ ఆధ్వర్యంలో
# కన్నుల పండుగగా కోటి దీపోత్సవం

**ప్రొద్దుటూరు నవంబర్ 15 సూర్య న్యూస్** కార్తీక పౌర్ణమి సందర్భంగా శివదర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ స్వామినీ శివదర్శనానంద సరస్వతీ మాతాజీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ గీతాశ్రమంలో నిర్వహించిన కొటిదీపోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. పరవ శివుని విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో పల్లకి సేవను శివనామ స్మరణల మధ్య జరిపారు. వైదిక మంత్ర పఠనం, శివలింగాని మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అష్టోల్లర శతనామావలి, బిల్వార్చనలను వేద మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివదర్శనానంద సరస్వతీ మాతాజిభక్తుల నుద్దేశించి మాట్లాడుతూ పరమశివునికి కార్తీక మాసం ఎంతో ప్రీతికరమని, కార్తీక మాస విశిష్టతను వివరించారు. భక్తితో శరణు వేడితే తప్పక కోరికలు తీర్చే భోళాశంకరుడని శివుని మహిమలను, గొప్పతనాన్ని తెలిపారు. కార్తీక పౌర్ణమి ప్రాధాన్యతను కొటి దీపాలు వెలిగించడం ద్వారా కలిగే శుభాలను భక్తులకు వివరించారు. స్వామివారికి సప్తహారతులు, మహానీరాజనం తదితర పూజలు చేశారు. అనంతరం జ్వాలాతోరణాన్ని వెలిగించి పరమశివున్ని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. జ్వాలాతోరణ భస్మాన్ని భక్తులు నుదిటి పై ధరించారు. మైదానంలో శివలింగాకారంలో ఏర్పాటు చేసిన ప్రాంతంలో భక్తులు శివనామస్మరణలు చేస్తూ కోటి దీపాలు వెలిగించి తమ కోరికలు తీర్చమని శరణువేడారు. కోటి దీప కాంతిలో ఆ ప్రాంతం నూతన శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా భక్తిగీతాలకు విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శన భక్తులు ఆసక్తిగా తలికించారు. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఏర్పాట్లను శివదర్శనానంద స్పిరిచ్యు వల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీట పల్లేటి ప్రభాకరరెడ్డి, ట్రస్టీలు చెన్నకేశవులు, వెంకట రమణ. భక్తులు పర్యవేక్షించారు.





## గోరంట్ల ఒకటవ వార్డులో టీడీపీ సభ్యత్వ
# నమోదు కార్యక్రమం

**గోరంట్ల నవంబర్ 15 సూర్య న్యూస్** పట్టణంలోని 1వ వార్డులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఆర్థిక, వెనుకబడినవర్గాల మరియు చేనేత, జౌళి శాఖా మంత్రి యస్ సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం లోని తెలుగుదేశంపార్టీ సభ్యత్వ కార్యక్రమం ను జోరుగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్,బొబ్బిలి రామమోహన్, సీనియర్ నాయకుడు మునిస్వామి, శివయ్య,ఐటీడీపి శ్రీశైలం శ్రీనివాసులు, చైతన్య, వాల్మీకి సోము, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నరు.



## మండలంలో ప్రయివేట్ పాఠశాలలో
# మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు..!

**మహబూబాబాద్ నవంబర్ 15 సూర్య న్యూస్:-**

బయ్యారం మండలంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో ఇద్దరు మైనర్ బాలికలపై లైంగిక దాడి చెసి గర్భవతులను చేసి...? గుట్టు చప్పుడు కాకుండా షెటిల్మెంట్ చేసుకొని అంతా...? సైలెంట్ గా సెటిల్ మెంట్ చేసినట్లు సమాచారం...? ఆ ప్రయివేటు స్కూల్ ఏది...? షెటిల్మెంట్ చేసిన ఘనులు ఎవరు.?.. అంత కొందరి వ్యక్తుల కనుసన్నలో నె జరిగినట్లు మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## గిరిజనులు వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

**మహానంది నవంబర్ 15 సూర్య న్యూస్** గిరిజన రైతులు వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నా రు. శుక్రవారం మహా నంది చెంచులక్ష్మి గూడెంలో జన్ జాతీ య గౌరవ దివాస్ సందర్భంగా గిరిజన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటకు సంబంధించిన యాజమాన్య పద్ధతుల గురించి, సాంకేతిక సలహాల గురించి, ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిస్తామన్నారు. మంచి రకాలను సాగు చేసి అధిక దిగుబడులను పొందాలని తెలిపారు. అనంతరం మినుము - వి.బి. ఎన్ 8 రకం నాలుగు కేజీల మినీ కిట్ల విత్తనాల 25 ప్యాకెట్లలను ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ మేనేజర్ మోహన్ రాజ్, మార్కెటింగ్ ఆఫీసర్ మహేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు వసుంధర, రాజేశ్వరి,గిరిజన రైతులు పాల్గొన్నారు.





## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**మంత్రాలయం నవంబర్ 15 సూర్య న్యూస్** మండలం మాధవరం చెక్ పోస్టు వద్ద శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడిందని మాధవరం వై. విజయ్ కుమార్ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల మేరకు రాష్ట్ర సరిహద్దుల్లో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కర్నాటక రాష్ట్ర రాయచూర్ చెందిన సి. శ్రీ కాంత్ అను వ్యక్తి 80 క్వింటాళ్ల పిడియస్ బియ్యం ను వాహనం నందు తరలిస్తుండగా పట్టుబడిందని తెలిపారు. బియ్యం ను స్వాధీనం చేసుకుని రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ యం. ఆదాము, విఆర్ఓ నర్సప్ప, ఎక్సైజ్ సిఐ ఎం. చంద్రశేఖర్ నాయుడు, పోలీసులు సమక్షంలో పంచనామా నిర్వహించి స్వాధీనం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



## దేవిచౌక్ లో వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న
# ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్

స్వాగతం పలికిన రామసేన, దేవిచౌక్ కమిటీ సభ్యులు

**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్ 15సూర్య న్యూస్** గోకవరం దేవి చౌక్ లో వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ వారిని ఏలూరు రేంజ్ ఐజీ జీ.వీ.జీ అశోక్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ తో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. వారి ఇరువురిని ఆలయ ఆర్చకులు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన, దేవి చౌక్ కమిటీ సభ్యులు పూర్ణ కలశంతో స్వాగతం పలికారు. శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి, కనక దుర్గమ్మ వారి ఫొటోను బహుకరించారు. అమ్మవారి మహిమలు, విశిష్టతను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఎంతో అంగరంగా వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు సంకల్పంతో అమ్మవారికి దసరా ఉత్సవాలలో 21 లక్షల రూపాయలు విలువ చేసే బంగారు నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం అలంకరించడం జరిగిందని, భక్తులు 7 లక్షలు రూపాయలు విరాళాలు ఇవ్వగా, కంబాల శ్రీనివాస రావు 14 లక్షలు విరాళం ఇచ్చి, బంగారు స్వర్ణ కిరీటం చేయించడం జరిగిందని తెలిపారు. అలాగే వచ్చే ఏడాది అమ్మవారికి బంగారు చీర చేయించడానికి సంకల్పించమని, బంగారు చీరకు 75 నుంచి 80 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. మొత్తం విరాళం ఇవ్వడానికి కంబాల శ్రీనివాస రావు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే అమ్మవారి ఆలయం వద్ద ధ్వజ స్థంభం, ఊరేగింపుకు రథం తయారికి కంబాల శ్రీనివాస రావు 25 లక్షల రూపాయలు విరాళం ఇచ్చారన్నారు. ఆలయ, గ్రామాల అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి అయన నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, అయన చేసిన దాన ధర్మాలు గురించి ఐజీ అశోక్ కుమార్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.వి సుబ్బారాజు, కొవ్వూరు డిఎస్పీ జీ. దేవ కుమార్, సీఐ సత్య కుమార్, ఎస్ఐ పవన్ కుమార్, రామసేన సభ్యులు ఆలయ ధర్మకర్త పెద్దులు, ఆలయ చైర్మెన్, వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.








## విద్యార్థులను తల్లిదండ్రులను ప్రజలను మోసం చేస్తున్న పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజ్

**ప్రొద్దుటూరు నవంబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలో దువ్వూరు రోడ్డు కామనూరు గ్రామానికి సమీపాన కుందూ నది దగ్గర ఎడిఫై ప్రవేట్ పాఠశాల పేరుతో జీవనజ్యోతి ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ మరి కొంతమంది కలిసి ఎలాంటి గుర్తింపు లేకపోయినా ముందస్తు అడ్మిషన్ల పేరుతో లక్ష 20 వేల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రులతో రాబట్టుకో వడం జరుగుతుంది కడప జిల్లా వ్యాప్తంగా పబ్లిసిటీ కూడా చేసుకోవడం జరుగుతుంది విద్య హక్కుచట్ట ప్రకారము గుర్తింపు పొందిన పాఠశాలలు మాత్రమే అడ్మిషన్లు చేసుకోవాల్సింది జూన్ జూలైలో అయితే ఎటువంటి గుర్తింపు లేకుండా వ్యవసాయ భూమిని తీసుకొని వ్యవసాయతర భూమి కింద మారక మునుపే స్కూలు భవనాన్ని నిర్మాణం చేపట్టడం జరిగింది అలాగే కొర్రపాడు రోడ్ లో ఒక ప్రైవేటు బిల్డింగ్లో అడ్మిషన్లు జరుగుతున్నాయి అని బోర్డులు పెట్టి ముందస్తు అడ్మిషన్లు చేసుకోవడం జరుగుతోంది ఒక అడ్మిషన్ రిజిస్ట్రేషన్ ఫీజు 2000 రూపాయలు అడ్మిషన్ ఫీజు 15000 రూపాయలు అన్యువల్ ఫీజు 5000 రూపాయలు సెక్యూరిటీ ఫీజు 5000 రూపాయలు నర్సరీ కి మాత్రమే ట్యూషన్ ఫీజు క్రింద 50వేల రూపాయలు పై తరగతులకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ ఉన్నారు అంతేకాకుండా ఫుడ్ కు నర్సరీకి అయితే 18 వేల రూపాయలు నుండి లక్షల రూపాయలను రాబట్టడం జరుగుతోంది ఈ విధంగా ఎటువంటి ఏడిఫై స్కూలుకు పర్మిషన్స్ లేకపోయినా కుందూ నది ఒడ్డున వరదలు సంభవించినప్పుడు అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అందులో ఆ భూములు చౌడు భూములంటివి కోతకు గురయ్యే భూములు ఇటువంటి భూములలో నిర్మాణం చేస్తున్నారు పబ్లిసిటీ మోజులో అనేక చోట్ల ఫ్లెక్సీలో బ్యానర్లు ఏర్పాటు చేసి అడ్మిషన్లు ఓపెన్ అయినాయని చెప్పి ప్రొద్దుటూరు వ్యాప్తంగా పబ్లిసిటీ చేస్తా ఉంటే స్థానిక ఎంఈఓ సావిత్రమ్మ ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయం వారు గాని స్పందించిన పరిస్థితి లేదు దాఖలాలు అయితే పూర్తిస్థాయిలో లేవు ఏడిఫైస్కూల్ గుర్తింపు లేకపోయినప్పటికీ ప్రచారంతో హోరెత్తిస్తూ ముందస్తు అడ్మిషన్లు ఓపెన్ చేసుకోవడానికి కార్యాలయం తెరచి నర్సరీ నుండి ఏడవ తరగతి అక్రమ అడ్మిషన్లు చేసుకుంటూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు,విద్యాశాఖ అధికారులు కూడా జీవనజ్యోతి పాఠశాల యాజమాన్యం ఇచ్చే మామూలు లకు అలవాటు పడి వారికి వత్తాసు పలకడం జరుగుతోంది ఈ విషయంపై అఖిల భారత విద్యార్థి సంఘం ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జగదీష్ నాగరాజుల ఆధ్వర్యంలోస్థానిక ప్రొద్దుటూరు తహసిల్దార్ గంగయ్య కి పై సమస్యలతో కూడిన నిర్మాణాలను ఆపాలని విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ముందస్తు అడ్మిషన్లతో విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు మోసపోకుండా ఇటువంటి మోసపూరిత ఎడిఫై స్కూల్ పేరుతో ప్రకటనలను నమ్మవద్దని గుర్తింపు లేదని బోర్డులు పెట్టాలని తాహ సిల్దార్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే గుర్తింపు లేని ఎడిఫై స్కూల్ అడ్మిషన్లను నిలిపివేయాలని విద్యార్థులను ప్రజలను తల్లిదండ్రులను మభ్యపెడుతున్న ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే ఈ స్కూల్ పై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి ప్రాథమిక విద్య పాఠశాల కమిషనర్ కోన శశిధర్ , విజయ రామారావు దృష్టికి డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



# వడ్డీ పాలెం లో నేత్రదానం



**విడవలూరు నవంబర్ 15 సూర్య న్యూస్** మండల కేంద్రమైన విడవలూరు పంచాయతీ వడ్డీ పాలెం లో గుంజి తిరుపాలు 70 సం"శుక్రవారం ఉదయం పొలం పనికి వెళ్లి ఆకస్మికంగా మృతి చెందాడు. మన సేవా సంస్థ సహకారంతో ఆయన నేత్రాలను నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్ కి కుటుంబ సభ్యులు దానం చేసినారు. నేత్రాలను హై టెక్నీషియన్ వేణు వెంకటేశులు సేకరించినారు.

## జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు

# తగిన చర్యలు తీసుకోవాలి

### నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు నవంబర్ 15 సూర్య న్యూస్** జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల్లో ప్రమాదాలు జరిగే 28 బ్లాక్ స్పాట్లను గుర్తించారని, వీటిలో ఏ బ్లాక్ స్పాట్లో ఏ విధమైన చర్యలు తీసుకుంటే ప్రమాదాలు నివారించేందుకు వీలవుతుంది అని పోలీస్, నేషనల్ హైవే అధికారులు, కర్నూలు మునిసిపల్ కమిషనర్ జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఆ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.





నగరంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రణకు వీలుగా ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు....ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో, బస్ స్టాండ్ లోపల ఆటో స్టాండ్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. నగరంలో ప్రధాన కేంద్రాలలో ఉన్న పెద్ద సర్కిల్ లను తగ్గించేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు..కర్నూలు బస్ స్టాండ్ నుండి డోన్, అనంతపురం బెంగళూర్ వెళ్ళే బస్సులను రాజ్ విహార్ బస్ స్టాండ్ నుండి ఆపరేట్ చేసే అంశంపై ట్రయల్ రన్ చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. కర్నూలు బస్ స్టాండ్ నుండి ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు రెండు బస్ లను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ నగరంలో పని చేయని సిసి కెమెరా ల స్థానంలో హై రిజల్యూషన్ 8 మెగా పిక్సెల్ ఉన్న కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు.. హైవే ల్లో ఒకటే ప్రదేశంలో పదేపదే యాక్సిడెంట్ లు జరుగుతున్న చోట రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలన్నారు.. నగరంలో కళాశాలలకు వెళుతున్న విద్యార్థులు సిటీ బస్సు సౌకర్యం లేనందున టూ వీలర్ లో వెళ్తున్నారని, సిటీ బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా ఈ అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు.. త్వరలో 100 ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయని ఏపీఎస్ఆర్టీసీ ఆర్ ఎం ఈ సందర్భంగా కలెక్టర్ కి వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డిటిసి శాంతకుమారి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోకాయుక్త మరియు హ్యూమన్ రైట్స్ కమిషన్ లను

# కర్నూలు నుంచి అమరావతి తరలింపును అడ్డుకుంటాం

### :జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి

**కర్నూలు నవంబర్ 15సూర్య న్యూస్** మాజీ ఎమ్మెల్యే మరియు కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి గారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు న్యాయ రాజధాని ఏర్పాటులో భాగంగా లోకాయుక్తను మరియు మానవ హక్కుల కమిషన్ను ఏసీబీ కోర్టును ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం రాయలసీమపై సవతి తల్లి ప్రేమను చూపిస్తూ వాటిని అమరావతికి తరలించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని దీన్ని రాయలసీమ వాసులుగా తీవ్రంగా ప్రతిఘటిస్తున్నామని ఇక్కడ ఏర్పాటు అయి నడుస్తున్న సంస్థల తరలింపు మంచి పద్ధతి కాదని దీన్ని తెలుగుదేశం రాయలసీమలోని తెలుగుదేశం నాయకులు ఒప్పుకోకూడదు అని తెలిపారు. గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు శ్రీ భాగ్ ఒప్పందాన్ని గౌరవించి రాయలసీమముక ద్వారా మైన కర్నూల్ లో హైకోర్టు ఏర్పాటు కు కృషి చేసారు అని తెలిపారు దీన్ని అడుక్కోడానికి తమ త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలియచేసారు.



# వైభవంగా జ్వాలతోరణం కోటి దీపోత్సవం







**మహానంది నవంబర్ 15 సూర్య న్యూస్** కార్తీక పౌర్ణమి సందర్భంగా మహానంది క్షేత్రంలో శుక్రవారం వైభవంగా జ్వాలాతోరణం మరియు కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి సాయంత్రం క్షేత్రానికి చేరుకోరుగా ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు.అనంతరం క్షేత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. క్షేత్ర లోని ప్రధాన ఆలయం వెలిగించిన గండా దీపము ను ప్రత్యేక పూజలు అనంతరం మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య తీసుకొని వచ్చి క్షేత్రంలోని చిన్న కోనేరు వద్ద ప్రత్యేక పూజలు కలెక్టర్ తో పాటు ఈవో దంపతులు నిర్వహించి గంగా హారతి కార్యక్రమం చేపట్టారు. అక్కడి నుండి గండ దీపాన్ని తీసుకొని వచ్చి ఆలయం ప్రధాన ముందు బాగాన ప్రత్యేకంగా అలంకరించి ఏర్పాటు చేసిన జ్వాలా తోరణం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అశేష భక్త జనవాహిని మధ్య జ్వాలాతోరణాన్ని కలెక్టర్ రాజకుమారి మరియు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి దంపతులు వెలిగించారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన వెంటనే కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్ మరియు ఈవో దంపతులు శివనామ స్మరణం చేస్తున్న భక్తుల మధ్య కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వేద పండితులకు రవిశంకర్ అవదాని, నాగేశ్వర శర్మ, శాంతారామ్ భట్, ఏ ఈ ఓ మధు, ఆలయ ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ టీవీ మాణిక్ శర్మ, ఇతర ఆలయ అర్చకులు పండితులు పాల్గొన్నారు.

# జి-యర్రంపాలెం గ్రామంలో జనవాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజలు సమస్యలను వినతుల రూపంలో అందుకున్న బత్తుల వెంకటలక్ష్మి







**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 15 సూర్య న్యూస్:**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వారి అడుగుజాడల్లో సతీమణి. ప్రజా సమస్యల పరిష్కారానికి జనవాణి కార్యక్రమాన్ని రాజానగరం మండలం, జి -యర్రంపాలెం గ్రామంలో శుక్రవారం ఉదయం 10:00గంటల నుంచి ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి రాజానగరం మండలం లోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. గత ప్రభుత్వం పథకాల పేరిట ఊరు గొప్ప పేరు దెబ్బ పేరుతో ప్రజలను మోసం చేసి భారీగా కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగిన ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, వీధి లైట్లు వంటి సమస్యలతో ప్రజలు వినతి పత్రాలు అందించారు. వీటితోపాటు పంటలు దెబ్బతిన్న రైతులు, రోడ్లు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో బత్తుల వెంకటలక్ష్మి అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళికలు ప్రతిష్టముగా

# తయారు చేయండి

### :ఎంపీడీవో నగేష్ కుమారి

**విడవలూరు నవంబర్ 15సూర్య న్యూస్** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను పట్టిష్టముగా కారు చేయాలని ఎంపీడీవో నగేష్ కుమారి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన శుక్రవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఇతర అధికారులతో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు గ్రామస్థాయిలో అన్ని శాఖల అధికారులు కూర్చుని గ్రామ అభివృద్ధికి ఎలాంటి మాలిక వసతులు కావాలో చర్చించి తయారు చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విస్తరణ అధికారి సాయి ప్రసాద్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని కోరారు. గ్రామాన్ని అభివృద్ధి చేసే క్రమంలో అన్ని శాఖల సమన్వయంతో కలిసి పని చేయాలని పంచాయతీ కార్యదర్శిలు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు, ఎంపీటీసీ సభ్యులు, డిజిటల్ అసిస్టెంట్లు ,పొదుపు ఈవో ఏలు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి కి కార్తీక పౌర్ణమి సందర్భంగా

# ప్రత్యేక పూజలు





**యాడికి నవంబర్ 15 సూర్య న్యూస్** మండల లోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లికి కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయము పంచామృత అభిషేకము తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంకాలము సుమంగళి గాజులతో అమ్మవారికి అలంకరణ చేసి కార్తీక కోటి దీపోత్సవం. నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## డి.జి.పి ని కలిసిన నియోజకవర్గం...

# తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం నవంబర్ 15 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు ని మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు వారి తనయులు నవ యువ నాయకులు రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళ గిరి డీజీపీ కార్యాలయంలో ద్వారక తిరుమల రావు కి పుష్ప గుచ్ఛం అందచేశారు.ఈ సందర్భంగా మంత్రాలయం నియోజవర్గంలో ముఖ్యమైన పలు అంశాలపై డిజిపి తో ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి చర్చించారు.

## హరిహరాద్వైత పూర్ణత్వం

# కార్తీక పౌర్ణమి

**ఆళ్ళగడ్డ నవంబర్ 15సూర్య న్యూస్** శివకేశవుల అభేదత్వంతో అద్వైతాన్ని చాటేదే కార్తీక మాసమని, ఈ మాసంలో శివ తత్వ సంబంధమైన గాథలతో పాటు వైష్ణవ భక్తిని చాటుకునే మాసం కార్తీక మాసం అని, పౌర్ణమి నిండుదనానికి నిదర్శనమని, జీవితంలో పండు వెన్నెలలాగా, మానవత్వపు పరిమళాలు వెదజల్లాలని హిందూ ధర్మ భక్తి ఛానల్ ప్రవచకులు పోలేపల్లి రమాదేవి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ పట్టణం లోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన కార్తీక మాస ధార్మిక సప్తాహ కార్యక్రమంలో భాగంగా కార్తీక పౌర్ణమి విశిష్టతపై వారు ప్రసంగించారు. కార్తిక మాసంలో దామోదర వ్రతం, తులసీ కళ్యాణం, ఏకాదశి మొదలైన కార్యక్రమాలు సమాజంలో సామరస్యంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానము నుండి ఏర్పాటు చేసిన సహస్ర దీపోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. తదనంతరం భక్తులకు టిడిపి నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, తులసీ మొక్కలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లేశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు వి. రాజేశ్ శర్మ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. వి. వీరాంజనేయ రావు, సోముల శ్రీనివాసులు రెడ్డి, నారాయణ, గ్యాస్ పుల్లయ్య, సంజీవ కుమార్, పుష్పాభాయ్ , కావ్యశ్రీ, శోభారాణి, రాణి, బైసాని ప్రసన్న, కొత్తూరు స్వాతి, రమాబాయ్, నాగరాజు, పలుకూరు లక్ష్మీదేవితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు





## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నమోదైన

# అర్జీల శాశ్వత పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

**కాకినాడ బ్యూరో నవంబర్ 15 సూర్య న్యూస్** ప్రతివారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ శాఖల్లో నమోదైన అర్జీల శాస్వత పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం( పీజీఆర్ఎస్) అర్జీల పరిష్కారం, పల్లే పండుగ పంచాయతీ వారోత్సవాల్లో ప్రారంభించిన నిర్మాణ పనులు ప్రగతి చిన్నపిల్లల లైంగిక వేధింపులపై అధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కు సంబంధించి జిల్లాలో గత 15 రోజుల్లో వివిధ శాఖలో నమోదైన అర్జీలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు అర్జీలుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి గడువు పరిష్కరించిడమే కాకుండా ఒకే అంశంపై మళ్ళీ మళ్ళీ అర్జీలలు నమోదు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ పనులకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జిల్లాలో నూరు శాతం చిన్నపిల్లల లైంగిక వేధింపులకు గురికాకుండా ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. ఇందుకు మండల స్థాయిలో ప్రజలతో ఎక్కువ భాగస్వామ్యం ఉండే పంచాయతీ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా), జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ), ఐసీడీఎస్ పాఠశాల విద్యాశాఖ వంటి ఐదు శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమానికి కాకినాడ జిల్లాకు ప్రత్యేకంగా తూర్పుగోదావరి జిల్లాలోని కడియం మండలం వేమగిరి తీపర్రుల వద్ద రెండు ఇసుక రీచ్చులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. వీటికి అనుసంధానంగా జిల్లాలో త్వరలో కాకినాడ రూరల్, గొల్లప్రోలు, పెద్దాపురం మూడు చోట్ల ఇసుక స్టాక్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత అక్టోబర్ నెలలో చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్ల, సీసీ డ్రైన్స్ ఇతర నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఆయా లేఅవుట్లలో వివిధ నిర్వహణ దశలో ఉన్న గృహ నిర్మాణ పనులు రానున్న మార్చి నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం పదాల ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారుల లైంగిక వేధింపులకు గురికాకుండా అవగాహన కల్పించే నిమిత్తం రూపొందించిన ప్రత్యేక వీడియోను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పదాల ట్రస్ట్ సీఈవో సూర్య ప్రసాద్ తో కలిసి విడుదల చేశారు. అదేవిధంగా గోడ పత్రికను జిల్లా కలెక్టర్ అధికారులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ హెచ్ ఎస్.భావనా, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు, కె. శ్రీరమణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



